ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
24 జూలై, 2011

హ్యాపీ బర్త్‌డే

(2011 జులై 24 నుంచి
2011 జులై 30 వరకు)

బి.శ్రీఅక్షర
1సం॥, జులై-24
లావణ్య-దామోదర్
అస్మత్‌పూర్-రంగారెడ్డి

పి.కీర్తన
జులై-24
అలివేలు-శ్రీనివాస్‌గౌడ్
మిర్యాలగూడ-నల్లగొండ

దినేష్ కార్తీక్
1సం॥,జులై-30
కుసుమ-శివకృష్ణ
జొన్నలగడ్డ-గుంటూరు

సోను
జులై
సమీనాబేగం-జహంగీర్
ఖైరామల్‌గూడ-హైదరాబాద్

ఒ.కీర్తన
2సం॥,జులై-25
ఆదిలక్ష్మి-తిరుపతిరావు
పామూరు-ప్రకాశం

పి.మేఘన
5సం॥,జులై-2004
శివపార్వతి-నాగేశ్వరరావు
నందిగామ-కృష్ణా

కె.పూజ
10సం॥,జులై-26
ఈశ్వరమ్మ-మోహన్‌రావు
కణపాక-విజయనగరం

బి.మేఘన
4సం॥, జులై-29
మైత్రిదాస్-రమణ
కందపల్లి

నిఖిల్-నిహారిక
జులై-27
లక్ష్మి-శ్రీనివాస్
పాచిపెంట-విజయనగరం



ఎన్.నిక్షయ్ నరసింహం
జులై-30
నవత-శ్రీధర్
చింతల్-హైదరాబాద్

శ్రావ్య
3సం॥, జులై-27
రేణుక-రమేష్
వికారాబాద్-రంగారెడ్డి

మనలో మాట

అమ్మానాన్నల రోజు



మానవ సంబంధాలన్నీ 'రోజుల'వారీగా బందీలయిపోయాయి. అమ్మను, నాన్ననూ కూడా తేదీలూ, అలారాలూ పెట్టుకొని గుర్తు చేసుకుంటే తప్ప జ్ఞప్తికి రాని బిజీలో పడిపోయాం మనం. ఒకప్పుడు 'దినం' అంటే అర్థం వేరు! ఎంత గుర్తు చేసుకున్నా 'ప్రత్యేక దినాలు' ఐదారుకు మించి ఉండేవి కావు. ఇప్పుడు 'దినం' లేని రోజు లేదు. కొన్నాళ్లకు ఆది, సోమ, మంగళ ... ఇత్యాది వారాలు పోయి .... ఏడాదంతా రోజురోజుకూ ఒక 'దినం' సార్థకం అయిపోయినా అయిపోవొచ్చు!

నీరు దొరకనప్పుడు దాహమూ, తిండి లేనప్పుడూ ఆకలీ తీవ్రంగా ఉంటాయట! అలాగే కుటుంబ వ్యవస్థ కునారిల్లుతున్న పెట్టుబడిదారీ పాశ్చాత్య దేశాల్లో అనుబంధాల లేమి 'దినాల సంస్కృతి'కి బీజం వేసింది. అమ్మకు మేలోనూ, నాన్నకు జూన్‌లోనూ 'ప్రత్యేక రోజు'లు ఉన్నాయి. అయినా, అమ్మానాన్నలు ఇద్దరినీ కలిపి కొలిచే రోజు కొరతగానే ఉంది. 1994లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ దానికో మార్గం కనిపెట్టాడు. జులై నాలుగో ఆదివారం 'పేరెంట్స్ డే' అని ప్రకటించాడు. అక్కడ ప్రకటించటమే తరువాయి, మన దేశానికీ దిగుమతి అయింది.

'రోజులు' ఉన్నా, లేకున్నా అమ్మానాన్నలను గౌరవించటం, ఆదరంగా చూడడం మన విధి. అనాదిగా అది ఒక సహజ సూత్రంగా ఇమిడిపోయింది కూడా! అలా కాకుంటే జంతువుకీ, మనిషికీ తేడా ఏముంటుంది? కానీ, ఉపాధీ, ఉద్యోగాల పేరిట వేర్వేరు ప్రాంతాల్లో నివాసాలూ, అనివార్యమైన చిన్ని కుటుంబాలూ - ఆత్మీయ బంధాల్లోనూ అనేక మార్పులు తీసుకొచ్చాయి. తరచూ కలవలేని, చూడలేని, పలకరించలేని 'అంతరాలను' సృష్టించాయి. ఆర్థిక స్థితిగతులూ, పరుగెత్తడం ఒకటే ప్రధానమన్న పోటీ స్వభావమూ ... మానవ సంబంధాలను మసకబార్చుతున్నాయి.

అమ్మయినా, నాన్నయినా- ఏడాదికొక్కసారి జేజేలు పలకాల్సిన వట్టి ఉత్సవ విగ్రహాలు కాదు. నిరంతరం ఆదరించి, గౌరవించి, అభిమానించి, అనునయించి, ప్రేమా ఆప్యాయతలూ పంచాల్సిన అమృత మూర్తులు. ఎక్కడ ఉన్నా, ఏ స్థితిలో ఉన్నా నిత్యం పలకరించి, పరామర్శించాల్సిన ప్రేమదీప్తులు. చిన్ని కుటుంబాలూ, సుదూర నివాసాలూ ఇప్పుడు తప్పనిసరి. ఈ పరిమితుల పరిధిలోనే కుటుంబ బాధ్యతలకూ, మానవ సంబంధాలకూ కొరత కలక్కుండా జాగ్రత్త పడాలి. ఎంత స్పీడుతో జీవితం పరుగెత్తినా- ప్రాధాన్య సూచిక మానవ సంబంధాలను దాటిపోకూడదు. 'దినాలు' ఇంత ఘనమైన ప్రచారమూ, ప్రాచుర్యమూ పొందటం వెనక- సంబంధాలను బలోపేతం చేసే తపన కన్నా- వ్యాపారం కొండంతలు చేసుకునే దృష్టే ఎక్కువ. ఈ విషయాన్ని గుర్తు పెట్టుకుంటూనే - మన ఊళ్లల్లో ప్రచారంలో ఉన్న పాత కథలోని నీతిని ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకోవడం సందర్భోచితం.

"నువ్వు నీ తల్లిదండ్రులను ఎలా చూస్తావో, నిన్ను నీ పిల్లలూ అలాగే చూస్తారు."

'డే'లు ఇవ్వలేని సందేశం ఆచరణ ఇస్తుంది... అమ్మానాన్నలను ప్రేమించటం ద్వారా పిల్లలకు అలాంటి సందేశం ఇవ్వాలి. ✶

ఈ సంచికలో....

టపా	...	2
రుచి	...	3
కవిత్వమ్	...	4
చూద్దామా	...	12
అట్టమీది కథ	...	14
వికాసం	...	20
కొత్తపుస్తకాలు	...	21
బాలనేస్తాలు	...	22
మాటల కోట	...	24

ఇంకా...

ఈ పేజ్ 6

ఆన్‌లైన్ బ్యాంకింగ్... పొంచివున్న ప్రమాదాలు!

సినిమా కబుర్లు ... 8

విలక్షణ వేషం విజయ సూత్రం

యువసేవ ... 10

కథ... 18

విజయం



రాష్ట్రమంతటా ...

'కవర్ స్టోరీ' విజ్ఞాన దాయకంగా ఉంది. ప్లాస్టిక్ కవర్లు మానవ జీవితంలో ఒక భాగమైపోయింది. కానీ వీటి వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, నష్టాలు కూడా అలాగే కనిపిస్తున్నాయి. వీటిని వాడిన తర్వాత అలా గాలికి వదిలేసినా, కాల్చినా పర్యావరణానికి నష్టమే. అందువల్ల హానికరమైన ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించడం చాలా అవసరం. ఈ నిషేధం ఒక్క రాజధాని నగరానికే పరిమితం కాకుండా రాష్ట్రమంతటా ఉండాలి. అనంత పద్మనాభుని 'మనలోమాట' బాగుంది.

టి. శ్రీరామమూర్తి,
గాజువాక.

ఎలా?

అనంత పద్మనాభుని గుడిని నమ్ముకుని బతుకుతున్నవారికి, ప్రజా ప్రయోజనాలకు అనంత పద్మనాభుని గుళ్లో దొరికిన సంపద ఎలా ఉపయోగపడుతుందా? అని కొందరు ఆలోచిస్తుంటే, కొన్ని రాజకీయ రాబందులు ఎలా దోచుకుని, ఏ దేశంలో భద్రపరుచుకుందామా అని ఆలోచిస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికే లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం స్విస్ బ్యాంకుల్లో మూలుగుతోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వమే తక్షణ నిర్ణయం తీసుకోవాలి.

టి.వి.వి.సోమరాజు,
విశాఖపట్నం.

ఆకట్టుకున్న సింగపూర్

ఈ వారం సంచికలో 'సింగపూర్ సింగారాలు' ఆకర్షించింది. ఆకాశ హర్మ్యాల గురించి, షాపింగ్ సెంటర్ల గురించి, ఆ దేశ రైళ్ల గురించి కళ్లకు కట్టినట్లు రాశారు.

ఆచార్య నూతి నారాయణ,
గద్దిఅన్నారం.

మల్లెలు పూయించిన 'పాతబంగారం'

భక్తులు సమర్పించిన సొమ్మును దేవాలయాల అభివృద్ధికి ఉపయోగించాలి. లేదా ప్రజలకోసం వినియోగించాలి. దాన్ని అలా నిరుపయోగంగా వదిలేస్తే పాలక వర్గాలే ఏదో రూపంలో మొత్తం కాజేస్తాయి. 'పాత బంగారం' నిజంగానే మనసున మల్లెలు పూయించింది. కొంచెం అహంకారం, కొంచెం గడుసుదనంతో భానుమతి నటన అద్భుతం. వినాశనకారి ప్లాస్టిక్‌ను వదిలించుకోవాలి. సింగపూర్ వెళ్లిరావాలని ఉంది. కానీ ముందుగా దానికి కొంత డబ్బు దాచుకోవాలి కదా.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

వైవిధ్యభరితం

ఈ వారం సంచికలో 'ప్లాస్టిక్ వద్దు' అట్టమీద కథ అందరూ చదవాలి. ప్లాస్టిక్ కవర్లు ఎంత ప్రమాదమో తెలిసినా వాటిని వాడకుండా ఉండలేకపోతున్నారు. ఇది చాలా బాధాకరమైన విషయం. ఈ విషయంలో ప్రభుత్వం ఒకడుగు ముందుకేస్తే ప్రజలు నాలుగడుగులు ముందుకేసే అవకాశముంది. 'ఒక పాత్ర ఆత్మహత్య' కథ వైవిధ్యంగా ఉండి చదివింపజేసింది.

మోతి మోహనరంగా,
సూర్యాపేట.

'ఈ' ఉపయోగాలు

'ఈ పేజ్‌లో గూగుల్‌కి సంబంధించిన అనేక వివరాలు అందించారు. ఇప్పటి వరకు సమాచారం సేకరించడానికి,

తెలియని విషయాలు తెలుసుకోడానికే ఉపయోగపడుతుందనుకున్న గూగుల్ ఇక నుండి అనువాదం కూడా చేస్తుందంటే చాలా ఆనందంగా ఉంది. ప్లాస్టిక్ గురించి చాలా సంగతులు తెలియజేశారు. 'ఒక పాత్ర ఆత్మహత్య' కథ చదువుతుంటే నిజంగా జరిగిన సంఘటనేమో అనిపిస్తోంది. ప్రపంచంలోనే అధిక సంపద గల దేవాలయంగా గుర్తింపు పొందిన అనంత పద్మనాభాలయంలో లభించిన సొత్తుని కేంద్రం త్వరగా వెలికి తీసి ప్రజాప్రయోజనాలకు ఉపయోగిస్తే బాగుంటుంది. ఎందుకంటే ఆ సంపదంతా అప్పట్లో ప్రజల దగ్గర్నుండి పన్నుల రూపంలో వసూలు చేసిందే కదా.

రాంబాబు, మహబూబ్‌నగర్.





ENTERED

క్యాప్సికమ్‌తో కూర

కావలసిన పదార్థాలు

ములగాకు - ఒక కప్పు
క్యాప్సికమ్ ముక్కలు - రెండు కప్పులు
తాలింపు గింజలు- పావు స్పూన్
నూనె- తగినంత
వెల్లుల్లి - 4 గర్భాలు
ఉల్లిపాయ ముక్కలు - ఒక కప్పు
పచ్చిమిర్చి ముక్కలు - ఒక టేబుల్ స్పూన్
ఉప్పు, కారం, పసుపు - తగినంత
టమాటా ముక్కలు - ఒక కప్పు
కొత్తిమీర - ఒక కట్ట
కరివేపాకు - ఒక రెబ్బ

తయారుచేసే విధానం

గిన్నెను పొయ్యి మీద పెట్టి స్టౌ వెలిగించాలి. అందులో నూనె పోసి వేడయ్యాక తాలింపు గింజలు వేసుకోవాలి. ఆ తర్వాత వెల్లుల్లి రెబ్బలు వేసి కొద్దిగా వేగనివ్వాలి. ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేసి కొద్దిగా వేగనివ్వాలి. ఆతర్వాత కరివేపాకు, ములగాకు వేసి వేపాలి. కొద్దిసేపయ్యాక పసుపు, ఉప్పు, కారం వేసి తిప్పాలి. ఆ తర్వాత క్యాప్సికమ్ ముక్కలు వేసి కొద్దిసేపు మూత పెట్టాలి. ఆఖరులో టమాటా వేసి బాగా కలిపి మగ్గనివ్వాలి. దగ్గరగా అయ్యాక కొత్తిమీర (సన్నగా తరిగింది) వేసి కలిపి దింపుకోవాలి. అంతే క్యాప్సికమ్ ములగాకు కూర రెడీ. ఇది చపాతీల్లోకి చాలా బాగుంటుంది.

కోడిగుడ్డు పొరుటు

కావలసిన పదార్థాలు

ములగాకు - 4 కప్పులు
కోడిగుడ్లు - 2
ఉల్లిపాయ ముక్కలు - 2 కప్పులు
పచ్చిమిర్చి ముక్కలు- 1 టేబుల్ స్పూన్
ఉప్పు, కారం, పసుపు - తగినంత
కరివేపాకు - రెండు రెబ్బలు
కొత్తిమీర - ఒక కట్ట
నూనె - తగినంత

తయారుచేసే విధానం

గిన్నెను పొయ్యి మీద పెట్టి స్టౌ వెలిగించాలి. అందులో నూనె వేసి వేడయ్యాక ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేసి బాగా వేగనివ్వాలి. అవి వేగాక పసుపు, ఉప్పు, కారం వేసి తిప్పాలి. ఆ తర్వాత ములగాకు వేసి కొద్దిగా వేగనివ్వాలి. ఇప్పుడు గుడ్లు కొట్టి సొన పోయాలి. ఒక్కసారి తిప్పి కదపకుండా ఉంచాలి. ఆ తర్వాత తిప్పాలి. కొద్దిగా వేగాక కొత్తిమీర చల్లుకుని దింపుకోవాలి. అంతే ములగాకు కోడిగుడ్డు పొరుటు రెడీ.

పచ్చడి

కావలసిన పదార్థాలు

ములగాకు - 4 కప్పులు
పచ్చికొబ్బరి తురుము - ఒక కప్పు
ఎండుమిర్చి - 8
నూనె - తగినంత
వెల్లుల్లి - 4 రెబ్బలు
జీలకర్ర - 1/2 టీస్పూన్
శనగపప్పు - ఒక స్పూన్
మినపప్పు - ఒక స్పూన్
చింతపండు - కొద్దిగా
ఉప్పు - తగినంత
కొత్తిమీర - ఒక కట్ట
పొదీనా ఆకులు - ఒక కప్పు
తాలింపు గింజలు - పావు టీస్పూన్
కరివేపాకు - ఒక రెబ్బ

తయారుచేసే విధానం

గిన్నెను పొయ్యి మీద పెట్టి స్టౌ వెలిగించాలి. అందులో నూనె వేసి వేడయ్యాక ఎండుమిర్చి వేయించి పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత శనగపప్పు, మినప్పప్పు వేసి దోరగా వేయించి, పక్కన పెట్టుకోవాలి. ములగాకు, కొత్తిమీర, పొదీనా ఆకులు వేసి వేయించాలి. చింతపండు తగినన్ని నీరుపోసి నానబెట్టాలి. మిక్సీలో ముందు ఎండిమిర్చి, చింతపండు, మినప్పప్పు, శనగపప్పు వేసి గ్రైండ్ చేయాలి. ఆ తర్వాత వేయించి పెట్టుకున్న ఆకులు, వెల్లుల్లి రెబ్బలు, జీలకర్ర, ఉప్పు వేసి గ్రైండ్ చేసుకోవాలి. మళ్లీ పొయ్యిమీద గిన్నె పెట్టుకొని నూనె వేసి తాలింపుగింజలు వేయాలి. అవి చిటపటలాడాక కర్వేపాకు వేసి, గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని వేసుకోవాలి. అంతే పచ్చడి రెడీ.

పొడికూర

కావలసిన పదార్థాలు

ములగాకు - 4 కప్పులు
పెసరపప్పు - 1/2 కప్పు
ఉల్లిపాయ ముక్కలు - 1 కప్పు
పచ్చిమిర్చి ముక్కలు- 1 టేబుల్ స్పూన్
ఉప్పు, కారం, పసుపు - తగినంత
కరివేపాకు - రెండు రెబ్బలు
కొత్తిమీర - ఒక కట్ట
నూనె - తగినంత
తాలింపు గింజలు - పావు టీస్పూన్
ఎండుమిర్చి - ఒకటి
అల్లంవెల్లుల్లి పేస్టు - పావు టీస్పూన్

తయారుచేసే విధానం

గిన్నెను పొయ్యి మీద పెట్టి స్టౌ వెలిగించాలి. అందులో నూనె వేసి వేడయ్యాక తాలింపు గింజలు, ఎండుమిర్చి తుంపి వేయాలి. అవి చిటపటలాడాక ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేగనివ్వాలి. ఆ తర్వాత అల్లంవెల్లుల్లి పేస్టు వేసి కొద్దిగా వేగాక, పసుపు, ఉప్పు, కారం వేసి తిప్పుకోవాలి. ఇప్పుడు కరివేపాకు, ములగాకు వేసి వేగనివ్వాలి. ఆ తర్వాత ముందుగానే నానబెట్టిన పెసరపప్పును వేసి, తిప్పి మూత పెట్టాలి. మూతపైన కొద్దిగా నీరు పోసి సన్న సెగమీద మగ్గనివ్వాలి. మధ్య మధ్యలో తిప్పుకోవాలి. పెసరపప్పు కూడా ఉడికాక కొత్తిమీర చల్లుకుని తిప్పి దింపేయాలి. అంతే ములగాకు పొడికూర రెడీ. (పెసరపప్పు బదులు కందిపప్పు, శనగపప్పు కూడా వేసుకోవచ్చు. వీటిని ఒక ఉడుకు ఉడకనిచ్చి వేసుకోవాలి.)

- ఒ.నవ్య



రైతు మన(కు)లేడిక!

కొమ్మల్లో కోయిల ఆకు పరదాల
చాటున
అంతఃపురంలో రాణి మాదిరి
కనీ కనిపించకుండా వినిపిస్తోంది
జీవన సోయగాన్ని...
ఎండపొడ కొమ్మల్లోకి
జారినప్పుడేమో... చలి దుప్పట్లు
విదిలిస్తూ
వసంతం మకరందాలని చివురుల్లో
కూర్చి, గాలి తెరలను
చెట్లకు కడుతోంది
స్వరాల మాంత్రికుడు
శిథిల కుటీరాలని
నిశీధి గగనాన్ని
తన పాటతో స్వస్థత పరుస్తాడని
తెమ్మెరలు పువ్వు పువ్వుకూ
తెలియజెప్తున్నాయి
ప్రకృతంతా బాగానే వుందని
సంతోషపడే సమయంలో
పూల కొమ్మలు విరిగిపడుతున్నాయి
పాపొడి దుత్తలు పగిలిపోతున్నాయి
రాగాల తోటలోకి
రాకూడని రక్కసి

కరువును వెంటేసుకొచ్చి
రుతువుల మూలాలను ప్రశ్నిస్తోంది
గుక్కెడు నిశ్శబ్దాన్ని తాగి
గండు కోయిల కలత నిద్దురలో
జలతారువలువను సరిచేసుకుంటూ
బొంగురు స్వరాలను నిష్ఫలంగా
మడుగుల్లోకి విసిరేస్తోంది
మసక చంద్రుడు మడుగుల్లోనే
మునుగున్నాడని తెలీక...
పదహారు ముక్కలైన పాట
ఇకనైనా శ్రమజీవి
ఆంతర్యాన్ని ఒడిసిపట్టుకుంటుందో!!
శ్రమ ఫలాలు అనుభవించలేని
బడుగు రైతుల కూటి గిన్నెలు
ఏ వసంతం నింపుతుంది?
ఏ కోయిల గానం వారిని స్వాంతన పరుస్తుంది?
ఇనుప గద్దలు వడిసి పట్టిన
రైతు ముఖ చిత్రం
ఎన్ని వక్కలయ్యిందో ఏ కోయిల పాట తెలుపుతుంది?
కాలం
పక్కలో బల్లెమయినప్పుడు!

- తమ్మెర రాధిక

కవిత్వమ్

అనుభవించే తీరాల..!



చినుకులకు మొగం వాసిన నేలపై
మద్యం ఏరులై పారుతుంది..
గుక్కెడు నీటి కోసం ..
పడరాని పాట్లు, కిలోమీటర్ల నడకలు..
చేయిచాపితే అందేంత
దగ్గరగా మద్యం బెల్టు షాపులు...
తియ్యని మంచి నీటి ఊట బాయి ఎండిపోయినకాడ
నట్ట నడివూర్లనే...
కల్తీ సారాయి, మందు, కల్లు, చీప్ లిక్కర్ ఊబులు
రైతు బిడ్డలని సప్పుడుకాకుండా
మింగుతూనే ఉంటాయి.
చిక్కని పాలిచ్చే ఎనుములను
నట్టింట్లో ఏనుగు వారాల్లోనే మింగేస్తాంది...
ప్రాణాలు గాలిలో దీపాలైనప్పుడు
ఇంకేది కాపాడుకోవడానికి రాదు...
రైతులకు ఉచితంగా కరెంట్ ఇస్తే
బాగుపడుడు ఈ సీమలో లేదు...
రైతులకు, కూలీలకు, కర్షకులకు, కార్మికులకు..
ఉచితంగా మద్యం ఇస్తే ఏమన్న ఫాయిదా ఉంటదేమో..?
అప్పుడైతే ఆడోల్ల రెక్కల కష్టమన్న
పిల్లల నోటికాడ కూడైతాది..
రైతుల ఆత్మహత్యలకే కాదు..
మద్యం మృతులకు ఎక్స్‌గ్రేషియాలు కావాలిప్పుడు..
అవును..! తాగుబోతు కుటుంబానికంటే..
ప్రభుత్వానికే ఆదాయం ఎక్కువిచ్చిందుకదా..?
మద్యం చావులను మూసిపెట్టకండిక...
ప్రభుత్వం విషపు అంగళ్ల కుట్రకు ...
శిక్ష అనుభవించే తీరాల..........

- వెల్దుర్తి హరిసింహా నాయుడు

SPEAK ENGLISH FLUENTLY

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న కోర్సు.

తెలుగు తెలిస్తే చాలు...

ఎవరయినా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు

రోజుకు ఒక గంట చాలు...

సులభ సూత్రాలతో ఇంగ్లీష్ నేర్చుకోండి

K.V.R. B.Com.,B.L., (Director)

అనేక సంవత్సరాల కృషితో, విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఈ సులభ సూత్రాలను తయారుచేశాం. ఇంగ్లీష్ నేర్చుకోవటం సులభంగా మార్చేశాం. మీకు తెలుగు తెలిస్తే చాలు... మీరు ఇంట్లో ఉంటూనే చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు.

స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

☞ **ప్రక్కనవున్న కూపన్ పంపండి లేదా ఇంకా ఈజీ:**

CHENNAI:

0-9789099589

హలో: లేదా మీ అడ్రసుకు కోర్స్ మెటీరియల్ పంపమని **SMS** చేయండి

కోర్సు ఫీజు రూ.1,000/-లు. పై టెలిఫోన్ నెంబరుకు మీ పూర్తి పేరు, ఇంటి నెం, ఊరి పేరు, పిన్‌కోడ్‌లతో వివరంగా మీ అడ్రసును SMS ద్వారా పంపండి. ఒక వారంలో పోస్ట్‌మేన్ కోర్సు ప్యాకెట్ తీసుకొని వస్తాడు. అప్పుడు పోస్ట్‌మేన్‌కు రూ.1,000/-లు చెల్లించి కోర్సు పొందవచ్చును. మీకు ఏమైనా సందేహాలు ఉంటే పై నెంబరుకు ఫోన్‌చేసి తెలుగులోనే మాట్లాడవచ్చు.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

H.O.CHENNAI

KVR INSTITUTE TM

AWARD WINNER

New No.26, Chari Street, T.Nagar, Chennai - 17.

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్ వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు రూ.1000/-లు చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

....Pin Code: ☐☐☐☐☐☐

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **SURYAPET:** Vinayaka Degree College, Beside Canara Bank. **Cell:** 93913 68484, 92469 65030. ● **KHAMMAM:** Beside:Kaveri Restaurant, WyraRoad, **Cell:** 94409 11478. ● **CHIRALA:** D.No.13/11/10, Polimera Road, M.M.R.Complex, **Cell:** 98488 35625. ● **TANUKU:** D.No.27-8-11, Jeediguntavari Street, **Cell:** 9392210039. ● **PALAKOL:** Beside: Chaitanya Hospital, Near:Telephone Exchange. **Ph:** 228800, **Cell:** 9247463900. ● **CHITTOOR:** M.B.R.Complex,D.I.Road, **Ph:** 232502. **Cell:** 98852 81530, 9052180134. ● **ADONI:** D.No.21-121, 1st Road, S.K.D. Colony, Near: Montessori School, **Cell:** 93916 44633, 98855 12384. ● **KURNOOL:** D.No. 62/2, Fort, Near : Central Library, **Cell:** 99855 01587. ● **DHONE:** Opp: Raja Theatre, Kothapeta, **Cell:** 93904 95239 ,99480 32431 ● **TADIPATRI:** Vaddi Variety Hall, Shop No.26, Upstairs, C.B.Road, **Cell:** 93473 53709,92900 91456.



కరెంటు బిల్లులు... క్రెడిట్‌కార్డు చెల్లింపులు... డబ్బు బదలాయింపులు వంటివి ఆన్‌లైన్ ద్వారా చేస్తున్నారా? అయితే ఈ ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో పొంచి ఉన్న ప్రమాదాలు... ఆ ప్రమాదాల బారిన పడకుండా వుండే చిట్కాలు తెలుసా? సాధారణంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా జరిగే లావాదేవీలన్నీ రహస్యంగా ఉండాలని ఎవరైనా కోరుకుంటారు. కానీ మనకు తెలియకుండానే అవి బహిర్గతం అవుతుంటాయి. ఆదమరిచి ఉంటే వాటి ద్వారా మీ బ్యాంకింగ్ వ్యవహారాలు తెలుసుకోవడమే కాదు, మీరు దాచుకున్న డబ్బును సైతం దారి మళ్ళించే సైబర్ మోసగాళ్ళు నిరంతరం పొంచివుంటారనే విషయాన్ని మరువరాదు.

ఆన్‌లైన్ బ్యాంకింగ్... పొంచివున్న ప్రమాదాలు!

నెట్‌ద్వారా బ్యాంకింగ్ ఉత్పత్తులు, సేవలను అందించడమే ఆన్‌లైన్ బ్యాంకింగ్. ఆన్‌లైన్ ద్వారా 24 గంటలు ప్రపంచంలో ఏ మూల నుంచైనా లావాదేవీలు నిర్వహించవచ్చు. ఇల్లు, ఆఫీసు, మార్కెట్ అనే కాకుండా ప్రయాణాల్లో కూడా లావాదేవీలు జరపవచ్చు. మీ కంప్యూటర్ నుంచే మీ బ్యాంకు ఖాతాలను, లావాదేవీల వివరాలను, రద్దుచేసిన చెక్కులను చూడవచ్చు. బ్యాంకుల్లో గంటల తరబడి నిలబడే అవసరం లేకుండా క్షణాల్లో మనకు కావలసిన సేవలు వినియోగించుకోవచ్చు. ఒకే బ్యాంకు పరిధిలో ఉండే ఖాతాల మధ్య సొమ్మును బదిలీ చేసుకోవచ్చు. విద్యుత్, మొబైల్, గ్యాస్ బిల్లులు నెట్ ద్వారానే చెల్లించవచ్చు.కొన్ని బ్యాంకులు మొబైల్ బ్యాంకు సేవలను కూడా అందిస్తున్నాయి. ఈ చెల్లింపులు జరిపే ముందు వినియోగదారులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. ఇంటర్నెట్ ద్వారా బ్యాంకు లావాదేవీలను నిర్వహించడం ఎంత తేలికో... అజాగ్రత్త వహిస్తే అంతే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది. ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ కోసం ఖాతా ఉండాలి. బ్యాంకులో ఖాతా తెరిచేముందు దరఖాస్తులో కోరితే ఈ సదుపాయం మీకు అందుబాటులోకి వస్తుంది. ఇప్పటికే ఖాతా ఉన్నవారు సంబంధిత బ్యాంకు మేనేజరుకు మీ ఇ-మెయిల్ చిరునామా తెలుపుతూ దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు పరిశీలించాక బ్యాంకు పాస్‌వర్డ్, యూజర్ ఐ.డి.ని కేటాయిస్తాయి. మొదట అదే ఐ.డి.తో లాగ్ఆన్ కావాలి. ఆ తరువాత కావాలంటే ఐ.డి.ని మార్చుకునే సౌకర్యం ఉంది. ఈ సేవల గురించి మరిన్ని వివరాలు కావాలనుకునేవారు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్‌లోకి వెళితే తెలుసుకోవచ్చు.

జాగ్రత్తలు

ఆన్‌లైన్ బ్యాంకింగ్ సైట్లలో చిరునామాలను హడావుడిగా టైప్ చేస్తే పొరపాటున ఎక్కడో ఒక అక్షరం పడకపోవడమో, తప్పుగా పడడమో జరగొచ్చు. సరిగ్గా అలాంటి స్వల్ప మార్పులతో రకరకాల బ్యాంకుల వెబ్‌సైట్లను నమోదు చేసే హ్యాకర్లుంటారు. అంతేకాదు ఆయా నకిలీ వెబ్‌సైట్ల నుంచి మనకు మెయిల్స్ కూడా పంపుతారు. అటువంటి నకిలీ మెయిల్స్‌ను సరిగ్గా గుర్తించకుండా "మన బ్యాంకే" కదా... అనుకుని దాని మీద క్లిక్ చేస్తే... ఇక అంతే.. సంగతులు. ఆ హ్యాకర్ ఉద్దేశం నెరవేరినట్టే. ఆ మెయిల్ వెనుక దాగివుండే మాల్వేర్స్, కీలాగర్స్ మీ పీసీలో మాటేసి కూర్చుంటాయి. దీన్ని ఫార్మింగ్ అంటారు. ఆ తర్వాత మన లావాదేవీలన్నీ హ్యాకర్లకు తెలుస్తుంటాయి. ఒకవేళ మీరు సరైన బ్యాంకు అడ్రస్‌ను టైప్ చేసినా ఆ మాల్వేర్స్ దారి మళ్లించి తప్పు సైట్‌లోకి తీసుకెళుతుంది. ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవాలంటే మీ సిస్టంలోని యాంటీ వైరస్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తుండాలి. యూఆర్ఎల్ లింక్ ముందు "http://" ఉందో లేదో గమనించాలి. కొత్తగా అందుబాటులోకి వచ్చిన కొన్ని బ్రౌజర్లలో సైట్లోకి వెళ్ళగానే అడ్రస్‌బార్ తాళం గుర్తుతో పచ్చరంగు నుంచి పసుపు రంగులోకి మారుతుంది. అంటే దానర్థం మీరు చేసే వ్యవహారాలన్నీ గోప్యంగా ప్రత్యేక కోడ్‌లో జరుగుతున్నట్టు. బ్యాంకింగ్ సైట్‌లను యూఆర్ఎల్ లింక్‌ల ద్వారా ఓపెన్ చేయకుండా అడ్రస్‌బార్‌లో టైప్ చేసిగానీ, బుక్‌మార్క్‌తోగానీ మాత్రమే ఓపెన్ చేయడం మరో సురక్షితమైన విధానం. మెయిల్ ద్వారా వచ్చిన లింక్ నిజమైందో కాదో తెలుసుకోవాలంటే ఒరిజనల్ యూజర్‌నేమ్ టైప్ చేసి పాస్‌వర్డ్ మాత్రం తప్పుగా టైప్ చేయాలి. అప్పుడు సరైన బ్యాంకు వెబ్‌సైట్ అయితే ఎర్రర్ మెసేజ్ చూపిస్తుంది. ఒకవేళ అది మోసపూరితమైనదైతే ధన్యవాదాలు తెలుపుతుంది. సురక్షితమైన బ్రౌజర్లను వాడడం ఆన్‌లైన్ వ్యవహారాలకు ఎంతో మేలు చేస్తుంది. ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్‌ను వాడుతున్నట్లయితే ఎప్పటికప్పుడు సంబంధిత ప్యాచ్‌లతో అప్‌డేట్ చేయడం తప్పసరి.

హ్హా... హ్హా...

వినలేక

లాయర్ : చూడమ్మా! మీ ఆయన నుండి ఎందుకు విడిపోవాలనుకుంటున్నావ్?

ఇల్లాలు : ఆయనకు రాయడం హాబీ. మా పెళ్లైన దగ్గర్నుండి రోజూ ఏదో ఒకటి రాసి వినిపిస్తున్నారు. వినలేక చస్తున్నా సార్.

జె. సుధాకర్ పట్నాయక్, కాకినాడ.

ఫైర్‌ఫాక్స్, ఒపెరా బ్రౌజర్లు హ్యాకర్ల బారిన పడకుండా చాలావరకు రక్షణ కల్పిస్తున్నాయి. ఫైర్‌ఫాక్స్ వినియోగదారులైతే ఫిష్ టాంక్ సైట్ చెకర్ (PhishTankSiteChecker) యాడ్-ఆన్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే, ఇది మోసపూరిత వెబ్‌సైట్‌లను గుర్తిస్తుంది. www.phishtanksitechecker.com/page_id=7 నుంచి దీన్ని ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. అలాగే నో స్క్రిప్ట్ యాడ్-ఆన్‌ను కూడా ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. బ్యాంకింగ్ మోసాలకు పాల్పడే హ్యాకర్లు ఈ తరహా లాంగ్వేజ్ కోడ్‌లను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఈ యాడ్‌ఆన్‌ను ఇన్‌స్టాల్ చేయడం ద్వారా జావాస్క్రిప్ట్‌ను బ్లాక్ చేయవచ్చు. సురక్షితమైన సైట్‌లలో మాత్రమే Enable JavaScrip చేయవచ్చు. దీనికోసం www.addons.mozilla.org/en-us/firefox/addon/722ని ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. సాధారణంగా బ్యాంకింగ్ సైట్‌లలోకి వెళ్ళగానే జావాస్క్రిప్ట్ ద్వారా "లాగిన్ వివరాల్ని సేవ్ చేస్తారా?" అనే ప్రశ్న వస్తుంటుంది. హ్యాకర్లు కొన్ని మాల్వేర్ ప్రోగ్రాంల ద్వారా ఆ సమాచారాన్ని పొందే అవకాశాలు చాలా ఎక్కువ. కాబట్టి లాగిన్ వివరాలను సేవ్ చేయడం సురక్షితం కాదు. దీనికి పరిష్కారం బ్రౌజర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తుండడమే. అంతేకాకుండా ఇటువంటి రహస్య సమాచారాన్ని సిస్టంలో స్టోర్ చేయడం, డైరీలోనో, పేపర్‌లోనో రాసుకోవడం కూడా అంత సురక్షితం కాదు. నెట్‌వర్క్‌లతో మరో రకమైన ప్రమాదం వుంది. మనం వాడుతున్నది ఓపెన్ నెట్‌వర్క్ అయితే మరింత జాగ్రత్తగా వుండాలి.



జావా స్క్రిప్ట్ కోడ్‌తో కూడిన దొంగ వెబ్‌సైట్ ద్వారా మీరు వాడుతున్న రౌటర్ మోడల్‌ను, మీ పాస్‌వర్డ్‌ని తెలుసుకుని ప్రపంచంలో ఎక్కడనుంచైనా మీ నెట్‌వర్క్‌ను వాడుకుంటూ వ్యక్తిగత వివరాల్ని దొంగిలించే ప్రమాదం ఉంది. మీ నెట్‌వర్క్ పాస్‌వర్డ్‌ను అక్షరాలు, అంకెలు, ప్రత్యేక గుర్తుల కలయికతో ఏర్పాటు చేసుకోండి. వై-ఫై నెట్‌వర్క్ అయితే Wi-Fi Protected Access, MAC Filtersను ఏర్పాటు చేసుకోవాలి.

చిట్కాలు

- ఇంటర్నెట్ సెంటర్లు, షేరింగ్ సిస్టంల ద్వారా బ్యాంకింగ్ వ్యవహారాలు చేయకూడదు.
- Last logged in అనే ప్యానల్ మీ బ్యాంకింగ్ సైట్‌లో ఉంటే చివరిసారిగా మీరు ఎప్పుడు లాగిన్ అయ్యారో చెక్ చేయండి. సక్రమమైన సమాచారం లేకుంటే బ్యాంకు యాజమాన్యానికి తెలియజేసి, పాస్‌వర్డ్ మార్చండి.
- తరచూ పాస్‌వర్డ్‌ను మార్చుకుంటుండాలి. ఎక్కువ బ్యాంక్ ఎకౌంట్‌లు వుంటే అన్నిటికీ ఒకే పాస్‌వర్డ్ వాడడం మంచిది కాదు. పాస్‌వర్డ్‌లను కాపీ, పేస్ట్‌లు చేయకుండా టైపింగ్ అలవాటు చేసుకుని, తప్పుల్లేకుండా వేగంగా ఎంటర్ చేయండి.
- బ్యాంకింగ్ పూర్తయిన వెంటనే కచ్చితంగా లాగ్‌అవుట్ చేసి బ్రౌజర్‌ను క్లోజ్ చేయండి.
- ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నప్పుడు సురక్షితమైన వెబ్‌సైటో కాదో చెక్ చేయండి.
- మీ ఎకౌంట్ నుంచి డబ్బును ఇతరులకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్న క్రమంలో ఎకౌంట్ నెంబర్‌ను టైప్ చేసేటప్పుడు జాగ్రత్త వహించండి. చివర్లో అడిగే కన్ఫర్మేషన్‌ను ఒకటికి రెండుసార్లు సరిచూసుకుని డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయండి.
- లాగిన్ ఐ.డి లేదా పాస్‌వర్డ్‌లను ఇతరులు తెలుసుకోలేని సంఖ్యలు లేదా లెటర్స్‌ని ఎన్నుకోవాలి. మీ లాగిన్ ఐ.డి., పాస్‌వర్డ్ ఎప్పుడూ రహస్యంగానే ఉంచుకోవాలి. పిల్లలకు, బంధువులకు కూడా ఇవి తెలియనివ్వకూడదు.
- ఎప్పుడైనా సరే మీకు తెలియకుండా మీ అకౌంట్ నుండి ఎవరైనా డబ్బు విత్‌డ్రా చేసినట్లు అనుమానం కలిగితే వెంటనే బ్యాంకు అధికారులకు తెలియచేసి మీ పాస్‌వర్డ్ మార్చుకోవాలి.

- కె.ఎక్స్.రాజు

హ్హా... హ్హా...

చెత్తబుట్టలో

రామనాథం : మీ ఆవిడ జోక్స్ రాస్తుందట కదా! అవి పత్రికల్లో పడుతున్నాయా?

గుర్నాథం : ఆ! పత్రికల్లో కాదు, చెత్త బుట్టలో.

మెల్ల కన్ను

గోపీ : ఒరేయ్! కొత్తగా వచ్చిన ఎదురింటి అమ్మాయి ఎప్పుడూ నన్నే చూస్తుంటుందిరా. బహుశా ప్రేమిస్తుందేమో?

రాము : ప్రేమా? దోమా? ఆ అమ్మాయికి మెల్లకన్నుంది.

వ్యాపారం

సుబ్బారావు : ఈ మధ్య నేను ప్రారంభించిన వ్యాపారం చాలా లాభసాటిగా ఉంది గురూ. ముందుముందు ఇంకా బాగా పుంజుకుంటుంది. దానికి ఏ ఢోకా వుండదనుకో.

రామారావు : ఔనా! ఏంటా వ్యాపారం?

సుబ్బారావు : దిష్టిబొమ్మల వ్యాపారం.

ఆనందంగా

టీచర్ : ఎండాకాలం ఉపయోగాలేంటిరా?

విద్యార్థి : ఓ... బోలెడున్నాయి సార్. చాలా రోజులు స్కూల్‌కి సెలవులిస్తారు. హాయిగా ఆటపాటలతో ఆనందంగా గడపొచ్చు.

ఎస్. దుర్గ, దోర్నాల.

విశాల్

విలక్షణ వేషం విజయ సూత్రం

ఈ మధ్యే వచ్చిన 'వాడు - వీడు' (తమిళ 'అవన్ - ఇవన్' చిత్రానికి అనువాదం) చిత్రం చూశారా? సినిమాలో ఆద్యంతం మెల్లకన్ను పెట్టి నటించిన హీరో విశాల్ రెడ్డి ఆ చిత్రంలో స్త్రీ వేషధారణలో కనిపించే ఘట్టాలను గమనించే ఉంటారు. అమ్మాయి వేషంలో కూడా అందరినీ ఆకట్టుకున్న నటుల జాబితాలో విశాల్ కూడా చేరిపోయారు. అలాగే, తాజాగా 'ముని' చిత్రం రెండో భాగంగా వచ్చిన 'కాంచన' చిత్రంలో నట - దర్శకుడు రాఘవ లారెన్స్ సైతం స్పెషల్ లేడీ గెటప్‌లో అలరిస్తున్నారు. ఇటీవల తరచుగా కనిపిస్తున్న ఇలాంటి గెటప్పల ఆరంభానికీ, వాటి పట్ల ఆసక్తికీ అనేక కారణాలున్నాయి.

లారెన్స్

నిజం చెప్పాలంటే, కథానాయకులు ఇలా ఆడ వేషాల్లో కనిపించడానికి విశాల్, లారెన్స్ లాంటి వారు ఆద్యులేమీ కారు. మన సినిమాల్లో కొందరు పెద్ద హీరోలు కథానుగుణంగా ఒకటీ, అరా ఘట్టాల్లో స్త్రీ వేషధారణలో కనిపించడం గతంలోనూ ఉన్నదే! ఎన్టీఆర్ లాంటి అగ్ర హీరోలు సైతం 'దేవాంతకుడు' (1960), 'పిడుగు రాముడు' (1966) లాంటి చిత్రాల్లో ఆడవేషంలో కనిపించారు. 1980లలో అప్పటి క్రేజీ హీరో చిరంజీవి 'చంటబ్బాయ్' (1986) చిత్రంలోని ఓ పాటలో గౌను, తలపై టోపీతో ఆధునిక ఆంగ్లో ఇండియన్ గెటప్‌లో తెరపై దర్శనమిచ్చారు. ఇక, హాస్య నటులతో ఇలాంటి గెటప్పులు వేయించడం ఎప్పటి నుంచో ఉన్నదే! 'పాతాళభైరవి' (1951)లో రాజు గారి బావమరిది పాత్ర ధరించిన రేలంగి మాంత్రికుడి మాయాజాలంతో ఒక్కసారిగా స్త్రీగా మారిపోయే ఘట్టం అందరికీ గుర్తున్నదే. ఇవాళ్టికీ ఆ సన్నివేశం చూసి, ప్రేక్షకులు ఘొల్లుమంటారు.

ఆడ వేషాలకు అశేష ఆదరణ

సినిమాలో ప్రధాన భాగమంతా ఓ హీరో ఇలా ఆడవేషంలోనే కనిపించడం కూడా ఉంది. 1990లలో వినోదభరిత చిత్రాల హీరోగా ఊపు మీద ఉన్న నరేష్ 'చిత్రం..భళారే విచిత్రం' (1991) సినిమాలో కథాంశానికి తగ్గట్లుగా ఏకంగా అమ్మాయి గెటప్‌లోనే సినిమా కథను ముందుకు నడిపించారు. ఆంగ్ల చిత్రం 'టూట్సీ' నుంచి స్ఫూర్తి పొంది, పి.ఎన్. రామచంద్రరావు దర్శకత్వంలో తయారైన ఈ చిత్ర ఘనవిజయానికి ఆ ఆడ గెటప్, తద్వారా ఉత్పన్నమైన హాస్యం ఇతోధికంగా తోడ్పడ్డాయి. అలాగే, గతంలో పద్మనాభం, ఆ తరువాత నగేష్ లాంటి వారు సైతం ఆద్యంతం బామ్మ పాత్రలో తెరపై మెప్పించారు. హాస్యనటుడు రాజబాబు ఓ చిత్రంలో బామ్మగా, మనవడిగా పూర్తిస్థాయి పాత్రలు ధరిస్తే, 'చిత్రం భళారే విచిత్రం' సక్సెస్‌తో ఆ ధోరణిని మనవాళ్ళే మళ్ళీ అనుకరించారు. హాస్య నటుడు బ్రహ్మానందంతో ఓ చిత్రంలో అటు బామ్మ గారి వేషం, ఇటు మనవడి వేషం - ద్విపాత్రాభినయం చేశారు. ఇక, హీరో రాజేంద్రప్రసాద్ తాను వినోదాత్మక చిత్రాలకు విశిష్ట చిరునామాగా వెలుగొందుతున్న రోజుల్లోనే ఆంగ్ల చిత్రం 'మిసెస్ డౌట్‌ఫైర్' ఆధారంగా సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో 'మేడమ్' (1994) చిత్రాన్ని నిర్మించి, నటించి, మెప్పించారు. ఇందులోనూ కథానుగుణంగా ఆడ వేషం వేసే హీరో, ఆ గెటప్‌లోనే చివరి దాకా కనిపించడం విశేషం. అప్పట్లో ఆ సినిమా వాణిజ్య విజయం మాటెలా ఉన్నా, వార్తల్లో నిలిచింది. అదే 'మిసెస్ డౌట్‌ఫైర్' చిత్ర ప్రేరణతో కమలహాసన్ చేసిన మాయాజాలం - 'భామనే సత్యభామనే' (తమిళ మాతృక 'అవ్వై షణ్ముగి') చిత్రం. 'మల్లన్న' (తమిళ మూలం 'కందసామి')లో విక్రమ్ తమ స్త్రీ పాత్రపోషణా సామర్థ్యాన్ని ప్రత్యేక పాత్రల్లో ప్రదర్శించారు. ఆ మధ్య 'దశావతారం' చిత్రంలో ఓ పండు ముదుసలి పాత్రలో కూడా కమల్ హాసన్ మెప్పించారు. యువ హీరో ఉదయ్ కిరణ్ నటించిన ఇప్పటికీ విడుదల కాని తొలి చిత్రంలో ఆయన కనిపించేది స్త్రీ పాత్రలోనే!

తాజాగా నటుడు, నృత్య దర్శకుడు రాఘవ లారెన్స్ స్వీయ దర్శకత్వంలో 'కాంచన' చిత్రంలో రెండు గెటప్పుల్లో కనిపిస్తున్నారు. వాటిలో ఒకటి ఆడ గెటప్పే! విడుదలకు ముందు నుంచే ఆ చిత్రం పోస్టర్లు, ప్రచార దృశ్యాలు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా ఆ సినిమా తమిళనాట ఇప్పుడు ఓ చర్చనీయాంశమైంది. 'కాంచన' చిత్రం ప్రజల్లో అంతగా ఆసక్తి రేపడానికి ప్రధాన కారణం లారెన్స్ స్త్రీ వేషంలో కనిపించడం! ఠక్కున చూస్తే ఆయనే అని గుర్తుపట్టలేనంతగా ఆ రూపంలో ఇమిడిపోయారాయన. "చిత్ర పతాక సన్నివేశం ముందు మూడు రీళ్ళలో లారెన్స్ స్త్రీ వేషంలో అలరిస్తున్నారు. సినిమాకు ఈ గెటప్ ఓ ప్రత్యేక ఆకర్షణ" అని ఆ తమిళ చిత్ర తెలుగు అనువాదాన్ని అందించిన నిర్మాత బెల్లంకొండ సురేష్ పేర్కొన్నారు. సామాన్య జనాకర్షక అంశాలతో పాటు చక్కటి కుటుంబ కథాంశం కూడా ఉన్న 'కాంచన' చిత్రం మునుపటి 'అపరిచితుడు'లా ఘన విజయం సాధిస్తుందని ఆయన నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మన హీరోలందరూ ఇలాంటి పాత్రల్లో సహజంగా స్త్రీలలో ఉండే సిగ్గు, అమాయకత్వం, చిలిపితనం లాంటి భావాలనే పలికించారు. కానీ, తాజా 'కాంచన'లో రాఘవ లారెన్స్ తన కళ్ళల్లో ఆవేశం, రౌద్రం ప్రదర్శించారు. మొత్తం మీద, చిత్ర విజయానికి ఈ ఆడ గెటప్పులు అండగా నిలుస్తాయని భావించడం దక్షిణాది భాషా చిత్రాల్లో తరచుగా ఎదురవుతున్న సంగతి.

అనాదిగా ఇది ఉన్నదే!

నిజం చెప్పాలంటే, ప్రధాన పురుష పాత్ర, ఇలా స్త్రీ వేషంలో రావడం మన పురాణేతిహాసాల్లోనూ కనిపిస్తుంది. మహాభారతంలోని విరాట పర్వంలో ద్రౌపది మీద మనసుపడ్డ కీచకుణ్ణి వధించడానికి, నర్తనశాలకు భీముడు వచ్చింది స్త్రీ వేషంలోనే! ఆధునిక యుగానికి వస్తే, రంగస్థలం మీదకు వచ్చి నటించడానికి ఆడవాళ్ళెవరూ ముందుకు రాని రోజుల్లో మన నాటకాల్లో కూడా పురుషులే స్త్రీ పాత్రలు పోషించేవారు. అంతెందుకు! మన తెలుగు టాకీల తొలినాళ్ళలో కూడా అడపా దడపా, మగవాళ్ళే స్త్రీ పాత్రలు ధరించేవారు. ఉదాహరణకు, 'సతీ సక్కుబాయి' (1935) చిత్రంలో సక్కుబాయిని ఆరళ్ళు పెట్టే తలచెడిన అత్తగారు జమునాబాయి పాత్రను సూరవరపు వెంకటేశ్వర్లు పోషించారు. పురుషులే స్త్రీ పాత్రలు ధరించే రంగస్థలం రోజులకు, అది వెండి తెర కొనసాగింపు. అలా ఒక పురుషుడితోనే స్త్రీ పాత్రను ధరింపజేయడం తెలుగు సినిమా చరిత్రలో బహుశా అదే ప్రథమం.

అయితే, ఆ పైన పలు జానపద చిత్రాల్లో, సాంఘిక చిత్రాల్లో కథలో భాగంగా మారువేషాలు వేయాల్సి వచ్చినప్పుడు మగ పాత్రలు ఆడ గెటప్పుల్లో తెరపై రావడం తరచూ జరిగింది. విలన్ల ముఠాను బోల్తా కొట్టించడం కోసం పద్మనాభం

లాంటి కమెడియన్లు జానపద చిత్రాల్లో ఆడ రూపాల్లో తెరపై కాసేపు కనిపించడమూ ప్రేక్షకులకూ సుపరిచితమే. ఆ తరువాత అప్పుడప్పుడూ ఇది కథానాయక పాత్రలకూ పాకింది. "విఠలాచార్య దర్శకత్వంలో వచ్చిన 'పిడుగు రాముడు' (1966)లో విలన్ రాజనాలకు బురిడీ కొట్టడం కోసం హీరో ఎన్టీఆర్ ఆడ వేషం ధరించడం, 'రంగులు రంగులు రంగులు రమణుల వయసుల పొంగులు...' అంటూ ఓ పూర్తి పాట ఆ గెటప్పులోనే రావడం అప్పట్లో ఓ చర్చనీయాంశం" అని పాత బ్లాక్ అండ్ వైట్ చిత్రాల వీరాభిమాని ఒకరు చెప్పారు. ఆ తరువాత 'రైతుబిడ్డ' (1971) చిత్రంలో ఓ రంగస్థల ప్రదర్శనలో పాపట వద్ద మేలి ముసుగు కట్టుకొని, శరీరంలో ఒక పక్క స్త్రీగా, మరోపక్క పురుషుడిగా అర్ధనారీశ్వర గెటప్పులో కనిపించారు. పేరున్న నటులు నపుంసక పాత్రల్లో కనిపించడం కూడా అడపా దడపా జరిగింది. అగ్ర హీరో అయిన ఎన్టీఆర్ చాలా ఏళ్ళ క్రితమే 'నర్తనశాల' (1963)లో ఏకంగా పేడివాడిగా ఫుల్‌లెన్త్ బృహన్నల పాత్రలో నటించి, మెప్పించారు. హిందీ 'సడక్' చిత్రానికి రీమేక్‌గా తయారైన 'మహారాణి' చిత్రంలో విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ పూర్తి స్థాయి నపుంసక పాత్రలో కనిపించడం గడచిన దశాబ్దంలోని ఓ విశేషం. (హిందీ మాతృకలో రంగస్థల నటుడు సదాశివ్ అమ్రపుర్కర్ ఈ పాత్రను ధరించి మెప్పించారు). తాజా 'కాంచన'లో ప్రముఖ దక్షిణాది నటుడు శరత్ కుమార్ నపుంసకుడిగా ప్రత్యేక పాత్రలో కనిపిస్తున్నారు. కమెడియన్లలో ఒకప్పుడు మాడా వెంకటేశ్వరరావు, ఇటీవలి కాలంలో 'చిరుత' వగైరా చిత్రాల్లో "లచ్చిమీ..." అంటూ అలీ ఇలా ట్రాన్స్‌జెండర్లుగా వినోదం పంచారు. అలీ పోషించిన ఈ పాత్ర, ఆ ధోరణి ఎంతటి వాణిజ్యాంశం అయిందంటే, ఆ తరువాత వచ్చిన వెంకటేష్ 'చింతకాయల రవి' చిత్రంలో దర్శకుడు యోగి ఆ పాత్రనూ, ఆ ప్రవర్తన ధోరణిని యథాతథంగా వాడుకున్నారు.

మారిన వేషంతో మారుతున్న వైఖరి

ఈ వేషాల వల్ల ఒకరి కష్టాలు మరొకరికి తెలుస్తున్నాయని అనుకోవచ్చు. 'పందెం కోడి' లాంటి అనువాద చిత్రాల్లో కొమ్ములు తిరిగిన మొనగాడిగా కండలతో కనిపించి, మెప్పించిన మాస్ హీరో విశాల్ తాజాగా ఇలా 'వాడు - వీడు'లో లలిత లావణ్యంగా నటించడం ఓ విశేషమే. "షూటింగ్‌లో హీరోయిన్లు ముస్తాబై రావడానికి ఆలస్యమవుతుంటే, మా చెడ్డ కోపం వస్తుండేది. తీరా ఇప్పుడు ఈ చిత్రంలో ఆడ వేషం వేసేసరికి, కెమెరా ముందుకు వచ్చేటప్పుడు మేకప్ దగ్గర నుంచి కాస్ట్యూమ్స్ దాకా ఆడవాళ్ళకు ఎన్ని తంటాలుంటాయో నాకు స్వయంగా అనుభవంలోకి వచ్చింది" అని విశాల్ అన్నారు. ఆ దెబ్బతో ఆయనకు తోటి నటీమణుల ఇబ్బందుల మీద అవగాహన ఏర్పడింది. "ఇక పైన నా చిత్రాల్లోని హీరోయిన్లు తయారై, సెట్ మీదకు రావడం ఆలస్యమైతే సానుభూతితో అర్థం చేసుకుంటాను" అని తమిళనాట సినీ రంగంలో పేరు తెచ్చుకున్న ఈ తెలుగబ్బాయి వ్యాఖ్యానించారు. 'కాంచన'లో లేడీ గెటప్పులో కనిపిస్తున్న లారెన్స్ సైతం పురుషుల స్త్రీ పాత్రధారణ అంత సులభమేమీ కాదంటున్నారు. "మామూలుగా హీరో పాత్రలో నటించడం సులభమే. కానీ, కథానాయకుడు ఒక నాయికలా నటించడం చాలా కష్టం" అని ఆయన తాజా అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని అన్నారు. 'కాంచన' పాత్రపోషణ కోసం ఆయన కొంత సాధన చేయాల్సి వచ్చింది. డ్యాన్స్ మాస్టర్ శివశంకర్ వద్దకు వెళ్ళి, ఆయన దగ్గర స్త్రీ సహజమైన కట్టుబొట్టూ, నడక నడతల్లో మెలకువలు నేర్చుకున్నట్లు లారెన్సే స్వయంగా చెప్పారు. "నవ్వుతూ, నవ్విస్తూ సాగే మామూలు స్త్రీ పాత్రలో నటించడం కొంత వరకు సులువు. కానీ, 'కాంచన'లో భావోద్వేగభరితమైన స్త్రీ పాత్రపోషణ చేయాలి. దాంతో, కోపం, ఆవేశం వచ్చినప్పుడు ఆడవాళ్ళు ఎలా ఉంటారన్నది చూపించడానికి పురుషుడిగా నేనెంతో కష్టపడాల్సి వచ్చింది" అని ఆయన తెలిపారు. ఆయన శ్రమ ఫలించింది. ఆ వేషంలో లారెన్స్‌ను చూసినప్పుడు, ఇంట్లో వాళ్ళతో సహా ఎవరూ ఆనవాలు పట్టలేకపోయారు. భిన్నమైన నటన, నడక, నడత చూపాలి కాబట్టి, ఇలాంటి పాత్రలు చేయడం కష్టమేనని సినీ సృజన వర్గాలు అంగీకరిస్తున్నాయి.

వినోదానికీ, విజయానికీ సోపానం!

అయితే, పదే పదే విజయం అందించిన ఈ ఫార్ములా కోసం ఆ మాత్రం కష్టానికి సిద్ధపడుతున్నారు. ఇలాంటి వేషాలు సినిమా విజయానికి తోడ్పడడానికి కారణం ఏమిటి? "ప్రేక్షకులు, ముఖ్యంగా మహిళా ప్రేక్షకులు, పిల్లలు ఈ రకమైన మగవాళ్ళ ఆడ గెటప్పుల్ని ఎక్కువ ఇష్టపడతారు. ఆ వినోదాత్మక అంశం వాణిజ్య విజయానికి దోహదం చేస్తోంది" అని దర్శకత్వ శాఖలోని ఒక అనుభవజ్ఞుడు విశ్లేషించారు. "నటనను వృత్తిగా చేపట్టాక, నవ రసాలూ పండించాలి. అప్పుడే పరిపూర్ణమైన నటుడిగా ప్రేక్షకుల మెప్పు లభిస్తుంది. కాబట్టి, సమయం, సందర్భం వచ్చినప్పుడు ఇలాంటి ప్రత్యేక గెటప్పులు ధరించాలి. అది సక్సెస్ సూత్రం కూడా అవుతున్నప్పుడు ఇక ఏ నటుడికైనా అభ్యంతరం ఉండాల్సిన పని ఏముంది!" అని చిత్ర నిర్మాణ వ్యవహారాల్లో అనుభవమున్న కొమ్మినేని వెంకటేశ్వరరావు అన్నారు. కానీ, హీరోలలో కూడా కొందరే తప్ప, అందరూ ఈ ప్రయోగం చేయడానికి సిద్ధపడుతున్నట్లు లేరు. తమిళ చిత్రాల్లో మాత్రం తరచూ ఈ ప్రయోగం చేస్తున్నారు. అక్కడ సత్యరాజ్, ఆయన కుమారుడు శిబిరాజ్, యువతరం నటుల్లో అగ్ర హీరో విజయ్, హాస్యనటులు వివేక్, వడివేలు, గౌండమణి తదితరులు అతివల వేషాల్లో వెండితెరపై అలరించారు. మలయాళంలో హీరో జయరామ్ ఆ మధ్య ఓ మలయాళ చిత్రంలో ఆద్యంతం నపుంసక పాత్రలో కనిపించారు. అక్కడ విజయం సాధించిన ఆ చిత్రాన్ని తమిళంలో తాను చేయాలని హీరో విక్రమ్ ముచ్చటపడ్డారు. రీమేక్ హక్కులు సైతం సంపాదించారు. కానీ, ఇంతలో 'అపరిచితుడు'తో వచ్చిన ఇమేజ్ అడ్డం వస్తుందేమోనన్న అనుమానంతో ఆ ప్రయోగాత్మక పాత్రధారణను ప్రస్తుతానికి అటకెక్కించారు. తెలుగులో అగ్ర హీరోలు మాత్రం అసలు ఇలాంటి ప్రయోగాలకు ఆమడ దూరంలో ఉంటున్నారు. "కథాపరంగా కాసేపు ఇలాంటి గెటప్పుల్లో ఒకరిద్దరు హీరోలు కనిపిస్తారే తప్ప, పూర్తి నిడివి చిత్రం చేయడం మునుపెన్నడూ జరగలేదు. ఇకపై జరగదు కూడా! ఇమేజ్ గిరిలో నుంచి మన హీరోలు బయటకు రానే రారు కాబట్టి, ఢంకా బజాయించి మరీ ఆ మాట చెప్పవచ్చు" అని దర్శకత్వ శాఖలోని ఓ అనుభవజ్ఞుడు అన్నారు. ఏమైనా, విఠలాచార్య మార్కు మారువేషాలుగానో, కథలో కాసేపు వినోదం కోసమో ఈ విలక్షణ వేషాలు విజయవంతం అవుతూనే ఉంటాయి! నిరంతర ధోరణిగా కాకపోయినా, అడపా దడపా అయినా ఆడ గెటప్పుల్లో మగవారిని తెరపై చూస్తూనే ఉంటాం!

- రెంటాల జూనియర్

హ్హా... హ్హా...

కలలో

రామలింగం : ఏంటీ? అనుకున్న మరుక్షణం అమెరికా చుట్టి వస్తావా? అదెలా సాధ్యం?

సోమలింగం : కలలో.

గిన్నిస్ రికార్డ్

భార్య : ఏమండీ! నేను గిన్నిస్ బుక్‌లోకి ఎక్కడానికి ప్రయత్నిస్తానండి.

భర్త : ఏ విషయంలో?

భార్య : ఆపకుండా 48 గంటలు టీవీ చూడడంలో.

ఎస్. దుర్గ, దోర్నాల.



దుర్మార్గమైన కులవ్యవస్థ వృత్తులనూ చట్రబంధంలో బిగించేసింది. కొన్ని వృత్తులకు హీనత్వాన్ని అంటగట్టింది. కంప్యూటర్ యుగంలోనూ మన దేశంలో కొన్ని వృత్తులు కొన్ని కులాలకే పరిమితం అయ్యాయి. అందులో ఒకటి క్షౌర వృత్తి. ఆ చట్రాన్నే బద్దలు చేశారు కొందరు ఇంజనీరింగ్ విద్యార్థులు. డబ్బు సంపాదన కోసం కాదు... సేవాభావంతో ఆ పని చేశారు. అలాగే ఆపన్నులను ఆదుకొనే పనులెన్నో చేస్తున్నారు. వారికి ముందుగా హ్యాట్సాఫ్.

యువసేవ

ప్రశాంతత ఉట్టిపడే 'నిర్మల్ హృదయ్'. ఎంతో నిర్మలమైన హృదయంతో సేవలందించే సిబ్బంది. మానసిక ప్రశాంతతకు దూరమై, జీవచ్ఛవాల్లా, బయటి ప్రపంచంతో సంబంధంలేని కొందరు మానసిక, శారీరక వికలాంగులు. గడ్డాలు, మీసాలు పెరిగిపోయి సాధువుల్లా కనిపిస్తున్నారు కొందరు. వారిని జాగ్రత్తగా కుర్చీల్లో కూర్చోబెట్టి షేవింగ్ చేస్తున్న యువకులు. ఆ యువకులు సెలూన్లలో పనిచేస్తున్న వారనుకుంటే పప్పులో కాలేసినట్టే. అక్షరాలా ఇంజనీరింగ్ విద్యార్థులు. 'సేవే మార్గం.. ప్రేమే లక్ష్యం' లాంటి నినాదాలివ్వకుండానే సమాజానికి తన చేతనైనంత సేవ చేయాలనుకునే లక్ష్యంతో ముందుకు దూసుకుపోతున్న యువకెరటాలు. ఎక్కడో చైనాలాంటి దేశాల్లో కనిపించే ఈ సంప్రదాయాన్ని తీసుకొచ్చి, ఈ యువతకు మార్గదర్శకంగా నిలిచి నడిపిస్తున్నది ప్రస్తుతం ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న పీలా హరిప్రసాద్.

సప్తవర్ణాలతో నీలాల నింగికి హరివిల్లు శోభనిస్తే, ఇంద్రధనస్సును తలదన్నేలా నేలపై ఆనందాల హరివిల్లులు పూయించాలనుకుంది హరిప్రసాద్ మిత్రబృందం. 'యువసేవ' పేరుతో విశాఖ, పరిసర ప్రాంతాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ బృందంలో 16 మంది సభ్యులున్నారు. వీరిలో ముగ్గురు యువతులు. వీకెండ్స్‌లో పబ్‌లకు, డిస్కో థెక్‌లకు వెళ్లే యువతకు భిన్నంగా వీరంతా ఏదో ఒక సేవా కార్యక్రమంలో పాల్గొంటారు. విశాఖ జ్ఞానాపురంలోని 'నిర్మల్ హృదయ్'లో మానసిక వైకల్యంతో బాధపడే వారికి యువకులు షేవింగ్ చేస్తే, యువతులు గోళ్లు కత్తిరిస్తారు. మహిళలకు జడలు వేస్తారు.

ఎవరో ఒకరు ఎపుడోకపుడు....

పదో తరగతిలో 535, ఇంటర్మీడియట్‌లో 930 మార్కులతో ప్రతిభావంతుడిగా నిరూపించుకున్న హరిప్రసాద్ విశాఖ పోర్టు ఉద్యోగి బాలభాస్కరరావు కుమారుడు. ఇంజనీరింగ్‌లో 2008లో విశాఖ సమీపంలోని భీమునిపట్నం అవంతి కళాశాలలో చేరాడు. మొదటినుంచి ఏవైనా సేవా కార్యక్రమాలు చేయాలని ఉన్నా ఎలా చేయాలో మాత్రం తెలీలా! అదే ఆలోచనను తన మిత్రబృందంతో పంచుకున్నాడు. అందరూ కలిసి ఒక ప్రణాళిక రూపొందించారు. అందులో భాగంగా 2009 జనవరి 13న సింహాచలం దేవస్థానానికి వెళ్లారు. గోదాదేవి కల్యాణం సందర్భంగా వేలాదిమంది భక్తులు అక్కడికి వచ్చారు. దేవస్థానం సిబ్బందికి విశ్రాంతినిచ్చి, తామే వడ్డించారు. నాటినుంచి ఈ ఏడాది వరకూ ఆ బాధ్యతలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

వృద్ధులకు ఆపన్నహస్తం

వీధినపడ్డ వృద్ధులు కనిపిస్తే తెలిసినవారు హరిప్రసాద్‌కు ఫోన్ చేస్తారు. అంతే అక్కడ రెక్కలు కట్టుకుని వాలిపోతాడు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, ఆ కాపీ తీసుకెళ్లి ప్రేమ సమాజం, నిర్మల్ హృదయ్ తదితర సంస్థల్లో 25 మందిని చేర్పించాడు. అనంతరం వారిలో ఐదుగురికి పిల్లలున్నారని, వారు తల్లిదండ్రులను పోషించుకునే స్థాయిలో ఉన్నారని తెలుసుకుని వారికి కౌన్సిలింగ్ చేశాడు. ముగ్గురు తమ తల్లిదండ్రులను చూసుకునేందుకు అంగీకరించడంతో వారి వద్దకు పంపించేశాడు. మరో ఇద్దరు వృద్ధ మహిళలను తీసుకెళ్లేందుకు వారి కుటుంబ సభ్యులు నిరాకరించడంతో విశాఖ రీజియన్ డిఐజి సౌమ్యామిశ్రా సహాయం కోరాడు. ఆమె సహకారంతో విశాఖజిల్లా పెందుర్తి పోలీస్‌స్టేషన్‌కు స్థానిక సిఐ బాధిత వృద్ధ మహిళల పిల్లలను పిలిపించి, కౌన్సిలింగ్ చేశారు. దీంతో, వారు తమ తల్లులను చూసుకునేందుకు అంగీకరించారు. అంతటితోనే హరి పనైపోదు. అటుగా వెళ్లినప్పుడు వాళ్ల ఇంటికి వెళ్లి, ఆ వృద్ధుల యోగక్షేమాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులతో ముచ్చటిస్తాడు.

పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పిస్తూ...

వృద్ధులనే కాదు చిన్నారులకూ చేయూతనిచ్చి ముందుకు నడిపించేందుకు యువసేవ ప్రయత్నిస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో, ఆత్మహత్యల్లో, హత్యల్లో తల్లిదండ్రులిద్దరినీ లేదా తండ్రిని కోల్పోయి రోడ్డునపడ్డ చిన్నారులెందరో ఉంటారు. అటువంటి వారిని గుర్తించి, వారిని హరి బృందం కలుస్తుంది. వారిని చదివించే ఆర్థిక స్థోమత ఇతర కుటుంబ సభ్యులకు ఉందా? లేదా? అనే విషయంపై విచారణ జరుపుతారు. వారి చదువులు మధ్యలో ఆగిపోతాయని భావిస్తే వెంటనే 'అప్‌లిఫ్ట్ ఎ చైల్డ్.ఆర్గ్' సంస్థకు తెలియజేస్తారు. వారి సహకారంతో నగరంలో పేరెన్నికగన్న శ్రీచైతన్య, బాలాజీ, సక్సెస్ అండ్

సక్సెస్ తదితర కార్పొరేట్ స్కూళ్లలో విద్యనందజేస్తారు. షూలు, బట్టలు, ఫీజులు తదితర అన్ని సదుపాయాలకు అవసరమైన డబ్బును ఎప్పటికప్పుడు చెక్కుల రూపంలో ఈ సంస్థ అందజేస్తుంది. విశాఖకు చెందిన ఎన్‌ఆర్‌ఐ శ్యామ్యూల్ ద్వారా 250 మంది స్పాన్సర్లతో ఏర్పడిన ఈ సంస్థ రాష్ట్రంలో ఇలా వెయ్యిమందిని చదివిస్తుండగా, విశాఖలో సుమారు 250 మందిని చదివిస్తోంది. వారిలో 15 మంది వరకూ హరిప్రసాద్ చేర్పించిన వారే. నెలలో ఒక వారాంతం హరి తన మిత్రబృందంతో వెళ్లి ఈ సంస్థ ద్వారా చదువుకుంటున్న విద్యార్థుల బాగోగులు తెలుసుకుని, అవసరమైన సహాయాన్ని అందిస్తాడు. ఈ సంస్థలోనే కాకుండా ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ కూటికుప్పల సూర్యారావు నగరంలోని శీలానగర్‌లో నిర్వహిస్తున్న చైల్డ్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియాలోనూ అనాథ చిన్నారులను చేర్పిస్తాడు.

కొండంత అండ

నగరంలోని ముడసర్లోవ సమీపంలో నెల రోజుల క్రితం సుమో ఢీకొనడంతో పెయింటర్ రాజు తీవ్రంగా గాయపడి, కోమాలోకి వెళ్లిపోయాడు. విషయం తెలుసుకున్న హరి ఎటువంటి ఆధారంలేని అతని భార్య, కూతురు, కొడుకులకు ధైర్యం చెప్పాడు. అవసరమైన మందులు కొనుగోలుచేసి, అందజేశాడు. అతను ప్రస్తుతం కోలుకున్నాడు. ఒక స్వచ్ఛంద సంస్థను అడిగి ఐదు నెలలపాటు రేషన్ ఆ కుటుంబానికి అందించాడు. విశాఖలోని ఘోషాసుపత్రిలో ఏటా కొన్నివేల మంది ప్రసవిస్తారు. సకాలంలో రక్తం అందక తల్లీబిడ్డలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుంది. దీన్ని గమనించి మూడుసార్లు బ్లడ్ డొనేషన్ క్యాంపులు పెట్టి, రక్తం అందించారు.

నల్గొండకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని హిమబిందు ముక్కుకు ఫంగల్ ఇన్ఫెక్షన్‌తో ఒక కార్పొరేట్ ఆసుపత్రిలో చేరింది. వారు సక్రమంగా వైద్యం అందించకుండానే పంపివేశారు. ఏడాది తరువాత హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చూపిస్తే ఇన్ఫెక్షన్ 99 శాతానికి పెరిగిపోయిందని, ప్రాణానికే ప్రమాదమని చెప్పారు. ఈ విషయం తెలిసిన హరి రూ.10 వేలు మందుల కోసం పంపించాడు. ఇంజనీరింగ్ కళాశాలలకు వెళ్లి, ఆ విద్యార్థిని పరిస్థితిని తెలియజేశాడు. ఆమె తండ్రి ఫోన్ నెంబరు ఇచ్చి, ఆయనతో మాట్లాడి సహాయం చేయాలని కోరాడు. వారం తరువాత హిమబిందు తండ్రి ఫోను చేసి, తనకు రూ.60 వేలు సహాయం అందేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. హిమబిందుకు తన సహచర ఇంజనీరింగ్ విద్యార్థినులతో ఫోను చేయిస్తూ, మనోధైర్యం కల్పిస్తుంటాడు.

అవగాహన కల్పించేందుకు...

ప్రయాణంలో మొబైల్ ఫోన్లను వినియోగిస్తూ, తనతోపాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లేందుకు కొందరు కారణమవుతుంటారు. దీనిని నివారించేందుకు గత ఏడాది వినాయక చవితి సందర్భంగా తాటిచెట్లపాలెంలో 'మొబైల్ వినాయకుడు'ను ఏర్పాటు చేశారు. ప్రయాణాల్లో మొబైల్ వాడటం వల్ల కలిగే ప్రమాదాలపై పెద్దపెద్ద బోర్డులు ఏర్పాటుచేసి, అవగాహన కల్పించారు.

గత ఏడాది ఆగస్టు 14న స్నేహితుల దినోత్సవం రోజున ఆర్కేబీచ్‌కు సరదాగా సముద్ర స్నానానికి వెళ్లిన నలుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ఆ యువకుల సోదరి మౌనిక, తల్లితో మైకులో ఆర్కేబీచ్‌లో మాట్లాడించారు. 'సముద్ర అందాలను తనివితీరా ఆస్వాదించండి. స్నానానికి వెళ్లి ప్రాణాలను కోల్పోకండి' అంటూ సందర్శకులకు తెలియజేశారు. ఇవేకాకుండా ప్రపంచ హృద్రోగుల దినోత్సవ సందర్భంగా వెయ్యిమంది అనాథలు, వృద్ధులకు అన్నంపొట్లాలు పంపిణీ చేశారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన, వివిధ రోగాలతో బాధపడుతున్న వారికి చేతనైనంత సహాయాన్ని అందించడం తదితర ఎన్నో సేవా కార్యక్రమాలను యువసేవ సంస్థ చేస్తోంది. ఇతర వివరాలకు యువసేవ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. లేదా 9948245355కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు.

సముద్రంలో నీటిబొట్టంత

నేను చేస్తున్నది మహాసముద్రంలో ఒక నీటి బొట్టంత. అదే నాకు ఎంతో సంతృప్తినిస్తుంది. ఈ ఏడాదితో నా ఇంజనీరింగ్ పూర్తవుతుంది. అప్పటికి నా బాటలో మరికొందరు విద్యార్థులు నడిచి ఈ సేవా వారసత్వాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నాను. ప్రేమించలేదని రోడ్డుమీద అమ్మాయిలపై యాసిడ్ పోసి, నరికేసే మనస్తత్వాన్ని యువతరంలో దూరం చేసి, సేవా కార్యక్రమాలవైపు మళ్లించేందుకు నా ప్రయత్నం నేను చేస్తున్నాను. నాతోపాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనదలిచిన వారందరికీ ఆహ్వానం పలుకుతున్నాను.

- హరి



విరాళాలు తీసుకుంటారా? డబ్బు కోసమా?

ఇంజనీరింగ్ విద్యార్థులు ఇప్పటివరకూ ఎవరి దగ్గరా ఒక్క రూపాయి కూడా తీసుకున్నది లేదు. ప్రతినెలా ఇంట్లో ఇచ్చే పాకెట్ మనీని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తారు. హరిప్రసాద్ పాకెట్ మనీతోపాటు నగరంలోని కొందరు ధనవంతుల పిల్లలకు ట్యూషన్లు చెప్పి, ఆ వచ్చిన సొమ్ము కూడా సేవా కార్యక్రమాలకు ఖర్చు చేస్తాడు. అంతేకాక తన సహచర విద్యార్థులు కూడా ఈ సేవా కార్యక్రమాలకు తమ పాకెట్ మనీ వినియోగిస్తారు. హరి తండ్రి భాస్కరరావు పోర్టు ఉద్యోగి అయినా నిరక్షరాస్యులే. తల్లి పద్మావతి కూడా నిరక్షరాస్యురాలే. అయినా, సేవా కార్యక్రమాలకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తారు.

- పి.త్రిమూర్తులు, విశాఖ.



హరి మిత్రబృందం

చూద్దామా

వెయ్యేళ్ల నాటి ఆలయం

ఆ ఆలయం పొడవు 793 అడుగులు, గోపురం ఎత్తు 216 అగుడులు. దీని నిర్మాణానికి ఇటుకలు, సున్నపురాయి, బంకమట్టి లాంటివేవీ ఉపయోగించలేదు. పునాదులు, గోపురం, శిఖరం... అన్నీ పూర్తిగా రాళ్లతో నిర్మించారు. గోపురం 13 అంతస్తులు. ఆ రాష్ట్రంలోనే అది పెద్ద ఆలయంగా పేరుగాంచింది. చోళులు, పాండ్యులు, నాయకులు... ఇలా రకరకాల పాలకుల ఆనవాళ్లు ఇక్కడ కనిపిస్తాయి. ఈ ఆలయాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించింది. అదే తమిళనాడుకు చెందిన తంజావూరులోని వెయ్యేళ్లు పూర్తి చేసుకున్న బృహదీశ్వరాలయం ఈ వారం చూద్దామాలో...

క్రీ.శ.985 –1012 మధ్య కాలంలో తంజావూరును రాజధానిగా చేసుకుని రాజరాజ చోళుడు పాలించాడు. ఇతను శైవ భక్తుడు. కేరళ, మధురై మొదలుకుని శ్రీలంక వరకూ తన రాజ్యాన్ని విస్తరించాడు. రాజ్యంతో పాటూ ఆదాయమూ బాగా పెరిగింది. ఈ విజయానికి గుర్తుగా, దేశమంతటా తన కీర్తి ప్రతిష్టలు తెలియజేయడానికి పెద్ద ఆలయాన్ని నిర్మించాలనుకున్నాడు. అలా, రాజధాని తంజావూరులో బృహదీశ్వరాలయ నిర్మాణానికి పూనుకున్నాడు. రాజరాజ చోళుడు బృహదీశ్వరాలయ నిర్వహణకు ప్రత్యేకంగా భూములు కేటాయించాడు. దేవాలయ నిధిని ఏర్పాటు చేశాడు. దేవాలయాలు సాంస్కృతిక కేంద్రాలుగా మారింది ఇక్కడనుంచేనని చెబుతారు చరిత్రకారులు. ఆలయ నిర్మాణం క్రీ.శ. 1004లో మొదలై 1010 లో పూర్తయింది. ఇప్పటికీ దేశంలో అతి పెద్ద ఆలయంగా దీన్నే చెబుతారు. బృహదీశ్వరాలయ ప్రాగణం పొడవు 793 అడుగులు, వెడల్పు 393 అడుగులు, గోపురం ఎత్తు 216 అడుగులు. ఈ ఆలయ నిర్మాణానికి ఇటుకలు, సున్నపురాయి, బంకమట్టి... ఇవేవీ ఉపయోగించలేదు. నిర్మాణంపై ఎలాంటి పూతా పూయలేదు. పునాదుల దగ్గర నుండి పీఠాలు, గోపురం, శిఖరం... ఇలా అన్నీ రాళ్లతోనే తయారయ్యాయి. వాటి బరువుని బట్టి ఒక రాయి మీద మరో రాయిని పేర్చి నిర్మించారు. ఈ ఆలయ గోపురం 13 అంతస్తులు వుంది. గోపురం పై కప్పు నిర్మాణానికి 80 టన్నుల బరువుండే ఏక శిలను ఉపయోగించారట. దీని విస్తీర్ణం 25.5 చదరపు అడుగులు. ఈ రాయిని గోపురంపైకి తీసుకెళ్లడానికి చాలా ఇబ్బంది పడ్డారు. గోపురం నుండి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓ గ్రామం దగ్గర్నుండి ఏటవాలుగా ఉండే ప్రత్యేక వంతెనను నిర్మించారు. శిఖరం రెండు తలాలుగా ఉంటుంది. తంజావూరు చుట్టుపక్కల ఎక్కడా కొండలు, గుట్టలు కనిపించవు. ఈరాళ్లను దాదాపు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న పుదుకొటై ప్రాంతంలోని రెండు కొండల్ని పూర్తిగా తొలిచి తీసుకొచ్చి ఆలయం నిర్మించి ఉంటారని ఒక అంచనా.

బృహదీశ్వరాలయ గోపురం మొత్తం ఎక్కడా కొంచెం కూడా ఖాళీ లేకుండా శిల్పాలతో తీర్చి దిద్దారు. ఆలయం నిర్మాణ గొప్పదనం బయట గోడలపైనే కాదు లోపల కూడా కనిపిస్తుంది. గర్భగుడిలోని శివలింగాన్ని 13 అడుగుల ఎత్తున్న ఏకశిలతో మలిచారు. ఈ శివలింగాన్ని ఉత్తర భారతదేశంలోని నర్మదా తీరం నుండి తీసుకొచ్చారని చెబుతారు. ఎత్తైన ఈ లింగాన్ని పూజించడానికి రెండు వైపులా మెట్లు ఉంటాయి. ఈ లింగానికి గోముఖ పానవట్టం కూడా సుమారు 500 టన్నుల బరువున్న కొండరాయితో నిర్మించారు. గుడి లోపల భాగం



బృహదీశ్వరాలయ ప్రాంగణం



ఏకశిలా నంది

రెండు అంతస్తులుగా ఉంటుంది. ఎక్కడా తలుపులు ఉండవు. రాతి ద్వారాలు ఉంటాయి. లోపలి గోడలపై రాజుల కాలంలో వేసిన కుడ్యచిత్రాలు కన్పిస్తాయి. ఇవి అక్కడక్కడా చోళుల కాలంనాటి చిత్రాలపైన వేసి ఉన్నాయి. రాజరాజ చోళుడు తన ముగ్గురు రాణులతో కలిసి దక్షిణామూర్తి రూపంలో నటరాజుకు పూజలు చేస్తున్న కుడ్యచిత్రాలు దర్శనమిస్తాయి. ఈ చిత్రాలు ఇప్పుడు అస్పష్టంగా కన్పిస్తున్నాయి.

సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకోసం ఈ ఆలయానికి రాజ్యం నలుమూలల నుండి 91 దేవాలయాల నుండి 400 మంది దేవదాసీల్ని రప్పించారు. తర్వాత కాలంలో బృహదీశ్వరాలయం... దేవాలయాలూ, దేవాలయ నగరాల నిర్వహణకు ఒక నమూనాగా నిలిచింది.

పాలనా నమూనా

1279లో తంజావూరు చోళుల ఆధిపత్యం నుండి మధురై పాలకులైన పాండ్యుల చేతుల్లోకి వెళ్లింది. పాండ్యుల తర్వాత తంజావూరు విజయనగర రాజుల పాలనలోకి వచ్చింది. ఈ కాలంలో బృహదీశ్వరాలయం ప్రజల సమావేశ మందిరంగా, విద్యా సాంస్కృతిక శిక్షణా కేంద్రంగా ఉండేది. ఆ తర్వాత తెలుగు పాలకులైన నాయకుల ఆధీనంలోకి వచ్చింది. చోళుల కాలం నాటి నందికి వీరు రక్షణగా మండపాన్ని నిర్మించారు. పంతొమ్మిది అడుగుల పొడవూ, ఎనిమిది అడుగుల వెడల్పూ, పన్నెండు అడుగుల ఎత్తూ ఉన్న ఈ నందిని ఏకశిలతో మలిచారు. ఇది దేశంలోనే రెండో అది పెద్ద ఏకశిల నంది (మొదటిది లేపాక్షి నంది). నాయకుల తర్వాత తంజావూరు మరాఠా పాలకుల చేతిలోకి వెళ్లింది. వీరు ఆలయ శిఖరానికి కొన్ని మార్పులు చేయించారు. ఒకే ఆలయంలో భిన్న రకాల పాలకుల గుర్తులు కనిపించడమనేది భారతదేశంలో మరే చోటా ఉండదు.

ఇదీ బృహదీశ్వరాలయమే

ఉత్తరాదికి రాజ్యాన్ని విస్తరించిన మొట్టమొదటి దక్షిణాది రాజు మొదటి రాజేంద్ర చోళుడు. ఇతడు రాజరాజ చోళుడి తనయుడు. గంగానది తీరం వరకు తన రాజ్య విస్తరణకు గుర్తుగా రాజధాని నగరాన్ని (గంగై కొండ చోళపురం) నిర్మించాడు. మొదటి రాజేంద్రుడు తంజావూరులో నిర్మించిన బృహదీశ్వరాలయాన్ని పోలిన మరో బృహదీశ్వర ఆలయాన్ని గంగై కొండచోళపురంలో నిర్మించాడు. ఈ రెండు దేవాలయాలూ దాదాపు ఒకేలా ఉంటాయి. ఎత్తైన రాజ గోపురాలూ ప్రహరీలూ అపురూప శిల్ప సంపద... ఇవన్నీ ఈ రెండు ఆలయాలకే సొంతం. తండ్రిపై విధేయతను చూపుతూ శిఖరం ఎత్తును మాత్రం తగ్గించాడు రాజేంద్రుడు. విస్తీర్ణంలో మాత్రం ఇదే పెద్దది. ఈ ఆలయ ప్రాంగణంలో శివుడితో పాటు ఇతర దేవుళ్ల ఆలయాలూ ఉన్నాయి.

బృహదీశ్వరాలయం నిర్మాణాన్ని అప్పటి రాజులు తమ దైవభక్తితో పాటు ఆర్థిక, సైనిక సామర్థ్యాన్ని చాటి చెప్పుకోడానికి చేసిన ప్రయత్నంగా చరిత్రకారులు చెబుతారు. ఏదేమైనా చోళుల కాలంనాటి సంస్కృతీ, సంప్రదాయాలు తెలుసుకోడానికి ఈ ఆలయాల్లోని చిత్రాలు ఉపయోగపడతాయి.

బృహదీశ్వరాలయ నిర్మాణంలో పాల్గొన్న వారిలో ఎక్కువ మంది భక్తులే. ఆలయాన్ని నిర్మించిన రాజరాజ చోళుడు 'ఈ ఆలయ నిర్మాణంలో భాగమైన అందరి పేర్లూ ఇక్కడ చెక్కించాలి' అని ఆదేశించాడట. ఆయన చెప్పినట్లే వాళ్లందరి పేర్లన్నీ శాసనాల్లో కనిపిస్తాయి. వందేళ్ల క్రితం వరకూ ఈ ఆలయాన్ని కరికాళ చోళుడి కాలంలో నిర్మితమైందని భావించేవారు. జర్మనీకి చెందిన ఓ పరిశోధకుడు మాత్రం రాజరాజ చోళుడు నిర్మించాడని నిర్ధారించాడు.

దర్శనీయ ప్రాంతాలు

తంజావూరు చెన్నైకి దక్షిణంగా 320 కిలోమీటర్ల దూరంలో ఉంది. బృహదీశ్వరాలయం తంజావూరు పట్టణంలో మధ్యలో ఉంది. బృహదీశ్వరాలయంతో పాటు అక్కడ చూడాల్సి ప్రదేశాలు చాలా వున్నాయి. ఇక్కడున్న ప్రసిద్ధ సరస్వతి మహల్ లైబ్రరీ సందర్శకులను ఆకట్టుకుంటోంది. ఆలయానికి సమీపంలో పురావస్తుశాఖ మ్యూజియం ఉంది. రాజభవనాన్నే మ్యూజియంగా మార్చారు. తంజావూరు పరిసరాల్లో లభించిన వివిధ రాజుల కాలం నాటి ఆయుధాలు, నాణేలు... అన్నీ అక్కడ చూడొచ్చు. గంగై కొండచోళపురం ఇక్కడి నుండి 61కిలోమీటర్ల దూరంలో ఉంది. ★

హ్హా... హ్హా...

పొరపాటు

ఆనందం : పోయి పోయి పోలీసు కూతుర్ని ప్రేమించి పెద్ద పొరపాటు చేశానంటావా? ఎలా?

మురళి : మరే... కూతురి హృదయం దొంగతనం చేశానని కేసుపెట్టి రాత్రంతా స్టేషన్లో కుళ్లబొడిచాడురా ఆ అమ్మాయి వాళ్ల నాన్న.

ఓ. శివరామకృష్ణ, విజయవాడ.

మీడియా డాన్

రూపర్ట్ మర్డోక్.... గత ఇరవై రోజులుగా ప్రపంచవ్యాప్తంగా వినిపిస్తున్న పేరు. తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన పత్రికతో ప్రారంభించి ఎలక్ట్రానిక్ మీడియా, ఇంటర్నెట్, సినిమా, టీవీ రంగం... దేన్నీ వదిలిపెట్టలేదు. అన్నిట్లోనూ కాలూనాడు. ఆక్రమించేశాడు. అందుకు అనుసరించని మార్గం లేదు. తొక్కని అడ్డదారులు లేవు. నీతి న్యాయం, మంచి చెడు, మానవత్వం, విలువలు ...వేటినీ లెక్కచేయలేదు. నిరంతరం సంచలనభరిత కథనాలు ఇవ్వాలంతే. తద్వారా పత్రికల సర్క్యులేషన్, చానళ్ల రేటింగ్స్ పెరగాలి. కంపెనీ స్టాక్స్ ధరలు పైపైకి ఎగబాకాలి. మొత్తంమీద తన సంస్థకు లాభాల పంట పండాలంతే. అందుకోసం సిబ్బంది ఏం చేస్తారో అనవసరం. రాజకీయ నాయకులను మొదలుకొని సెలబ్రెటీలు, సామాన్యుల వరకు ... ఫోన్ ట్యాపింగే చేస్తారో? ఆమ్యామ్యాలే ఇస్తారో? బెదిరిస్తారో? ప్రాణాలే తీయిస్తారో? అన్నది వారిష్టం. అందుకు పూర్తి మద్దతు, సహకారం మాత్రం అందించేవాడు. అలా ప్రపంచ మీడియా డాన్‌గా ఎదిగాడు. తను చేసిన, చేయించిన ఘోర తప్పిదాలకుగాను నేడు ప్రపంచం ముందు నేరస్థుడిగా నిలబడ్డాడు. తప్పిదాలన్నీ సిబ్బంది ఖాతాలో వేసి వాటితో తనకేమీ సంబంధం లేదని బుకాయింపులకు దిగాడు. అతనంటే దేశాల ప్రధానులే భయపడతారు. అలాంటిది బ్రిటన్ పార్లమెంట్ విచారణ సందర్భంగా ఒక సామాన్యుడి చేతిలో దెబ్బలు తిన్నాడు.

ప్రతి నేరస్థుడు ఎక్కడోచోట తప్పులో కాలేస్తుంటాడన్నది పెద్దల మాట. మరి మర్డోక్ ఎక్కడ పప్పులో కాలేశాడు? అతను నాటిన మాఫియా వనం తీగను ఎవరు ఎక్కడ లాగారు? ఆ దెబ్బతో కట్టుకున్న సామ్రాజ్య కోట బీటలు వారనుందా? వంటి పలు ఆసక్తికరమైన అంశాలు ఈ వారం అట్టమీది కథలో...

-ఎం. కోటేశ్వరరావు

నూరు గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలి వానతో గోవిందా అన్నట్లు తన పత్రికలు, టీవీ ఛానళ్లతో ఇతర పత్రికలు, ఛానళ్లను దెబ్బతీయటం, లొంగదీసుకోవటం వంటి చర్యలకు పాల్పడిన మీడియా మొగల్ రూపర్ట్ మర్డోక్ ఇప్పుడు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయాడు.నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా అన్నట్లు చివరకు తన చర్యలే తన కొంపమీదకే కాదు, చివరకు బ్రిటీష్ ప్రభుత్వానికే ఎసరు తెస్తాయని గుర్తించలేకపోయాడు. న్యూయార్క్‌లో ఒక సమావేశంలో ఉన్న మర్డోక్‌కు ఫోన్ కుంభకోణ వార్త తీవ్రతను తెలియచేయటంతో ఉన్నఫళంగా ఒక ప్రయివేటు జట్ విమానాన్ని తీసుకొని లండన్‌లో వాలాడంటే ఎనిమిది పదుల ముసలోడికి ఎంత సెగ తగిలిందో అర్థం చేసుకోవచ్చు. ప్రధాని డేవిడ్ కామెరాన్ తన ఆఫ్రికా పర్యటనను కుదించుకొని బుధవారం నాడు పార్లమెంట్ అత్యవసర సమావేశం జరిపాడు. ఫోన్ కుంభకోణంపై విచారణకు హాజరయ్యాడు. మర్డోక్ పత్రిక న్యూస్ ఆఫ్‌ది వరల్డ్ మాజీ సంపాదకురాలైన రెబెకా బ్రూక్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆ పత్రికను మర్డోక్ మూసివేశాడు. లండన్ పోలీస్ కమిషనర్ పాల్ స్టెఫాన్సన్ తన ఉద్యోగానికి రాజీనామా చేశాడు. అమెరికాలో కూడా ఇలాంటి కుంభకోణాలకు పాల్పడినట్లు ఆరోపణలు రావటంతో అక్కడి ప్రభుత్వం ఎఫ్‌బిఐ దర్యాప్తునకు ఆదేశించింది. అమెరికాలోని వాల్‌స్ట్రీట్ జర్నల్ సిఇఓగా ఉన్న మర్డోక్ కుడిభుజం వంటి లెస్ హింటన్ గతంలో లండన్‌లో పని చేసి ఉన్నందున ఆ పెద్దమనిషి కూడా రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇతను ఎలాంటి వాడంటే పదిహేనేళ్ల వయస్సులో మర్డోక్ కుమారుడికి భోజన కారియర్‌లు తెచ్చే పనికి కుదిరి తరువాత పత్రికల సంపాదకుడు, సిఇఓ స్థాయికి ఎదిగాడు. తన కంపెనీలో కార్మిక యూనియన్ ఉండకూడదని ప్రకటించిన నిరంకుశుడు మర్డోక్. అందుకు లండన్‌లోని ముద్రణ, కార్యాలయ విభాగ కార్మికులను దెబ్బతీసేందుకు ప్రభుత్వ సహకారంతో రహస్యంగా ఒక ముద్రణా కేంద్రాన్ని ఏర్పాటు చేశాడు. రెగ్యులర్ ప్రెస్ కార్మికులు సమ్మెకు పూనుకోవటంతో దానిని మూసివేసి ఆరువేల మందిని ఇంటికి పంపి యూనియన్‌లేని ప్రెస్ ద్వారా పత్రికలను

సియాన్ మరణంపై అనుమానాలు

ప్రధాని కామెరాన్ పత్రికా అధికార ప్రతినిధిగా పని చేసిన ఆండీ కొల్సన్‌కు ఫోన్ కుంభకోణం గురించి పూర్తిగా తెలుసంటూ వెల్లడించిన సియాన్ హోరె అనుమానాస్పదంగా సోమవారం నాడు మరణించాడు. న్యూస్ ఆఫ్‌ది వరల్డ్ సంపాదకుడిగా ఆండీ పని చేసిన సమయంలో హోరె విలేకరిగా ఉన్నాడు. సుమారు 45 సంవత్సరాల హోరె న్యూయార్క్ టైమ్స్ పత్రికకు ఆండీ ఆధ్వర్యంలో జరిగిన ఫోన్ కుంభకోణం వివరాలను వెల్లడించాడు. తాగుడు, మత్తుమందులు సేవిస్తున్నాడనే కారణాలు చూపి అతనిని మర్డోక్ పత్రికల నుంచి తొలగించారు. కాకపోతే ఆండీ ఎలా చనిపోయాడు? అది హత్యా? సహజ మరణమా? ఒకవేళ హత్యే అయితే ఎవరు చేశారు? లేదా చేయించారు? అన్నది తేలాల్సి వుంది. అయితే న్యాయస్థానం ముందర మర్డోక్ అపరాధి బోనులో నిలబడిన సమయంలో ఈ హత్య జరగడమే ఆసక్తిరేకెత్తిస్తోంది.

ముద్రించాడు. దాంతో మొత్తంగా బ్రిటన్‌లోనే పత్రికల్లో బలమైన యూనియన్లు లేకుండా పోయాయి. ఇది జరిగి ఇప్పటికి పాతిక సంవత్సరాలైంది. అప్పటి నుంచి బ్రిటన్‌లో పత్రికల గురించి ఫిర్యాదు చేసేందుకు సాధారణ పౌరులు ముందుకు రావటం తగ్గిపోయింది. సంచలన వార్తలు ముందుగా టాబ్లాయిడ్(మన జిల్లా పేజీల సైజు)కు పరిమితం కాగా తరువాత పెద్ద పత్రికలూ అదే బాట పట్టాయి. మన దేశంలో ప్రెస్ కౌన్సిల్ మాదిరే బ్రిటన్‌లో ప్రెస్ కంప్లెయింట్స్ కమిషన్ ఉంది.దానిలో యజమానులు, వారి కనుసన్నలలో పనిచేసే సంపాదకులే సభ్యులుగా ఉంటారు. అటువంటపుడు వారి మీద వచ్చిన ఫిర్యాదులకు ఏ గతి పడుతుందో తెలిసినదే. ప్రభుత్వ రంగంలోని బిబిసిని దెబ్బతీసి బ్రిటన్ మీడియాపై గుత్తాధిపత్యం కోసం మర్డోక్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడు. అందుకు అక్కడి రెండు పార్టీల నాయకులను ఉపయోగించుకుంటున్నాడు. దాని పర్యవసానమే బిబిసి కష్టాల్లో పడటం. అనేక మంది సిబ్బందిని తొలగించింది. కార్యక్రమాలను కుదించింది. మర్డోక్ ఎలాంటి వాడంటే ఇప్పుడు ప్రధానిగా కామెరాన్‌ను 2008లో ఒక ప్రయివేటు విమానంలో గ్రీస్‌లోని ఒక దీవికి రప్పించాడు. అక్కడ ఉన్న తన విలాసవంతమైన 184 అడుగుల పొడవైన నౌకలో మంతనాలు జరిపాడు. ఆ తరువాత బిబిసికి నిధులు నిలిపివేయాలని టోరీలు తమ గళాన్ని మరింతగా పెంచారు. అప్పటి నుంచి మర్డోక్ పత్రిక టోరీ పార్టీ ప్రచార బాకాగా మారిపోయింది. ఎన్నికలలో ఆ పార్టీ గెలుపు తన వంతు సాయం చేసింది.తనను పదవి నుంచి తప్పించటానికి పేరు మోసిన క్రిమినల్స్‌ను వినియోగించి సండే టైమ్స్ పత్రిక తన వ్యక్తిగత ఆర్థిక లావాదేవీల వివరాలను సేకరించిందని లేబర్ పార్టీ మాజీ ప్రధాని గార్డన్ బ్రౌన్ స్వయంగా చెప్పాడు. తమకు అవసరమైన సమాచారం ఇవ్వని వారికి లంచం ఇవ్వటం,లొంగనివారిని బ్లాక్ మెయిల్, వేధించటం మర్డోక్ వ్యవహార శైలి. అమెరికా, ఆస్ట్రేలియా ఎన్నికలలో కూడా మర్డోక్ హస్తం ఉంటుంది.

'అమందా మిలీ డౌలర్' విషాద పర్వం

ట్యునీసియాలో అధికారుల వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన మహమ్మద్ బౌజీజీ ఉదంతం అరబ్బు దేశాలలో ప్రభుత్వాల కూల్చివేతకు దారి తీసిన మాదిరి లండన్ బాలిక మిలి డౌలర్ ఉదంతం మర్డోక్ సామ్రాజ్యాన్ని కూల్చివేయనున్నదని కొందరు జోస్యం చెప్పారు. ఇంగ్లండ్‌లోని సురే ప్రాంతానికి చెందిన పదమూడేళ్ల అమందా మిలీ డౌలర్ ఎప్పటిలాగే ఆరోజు కూడా పాఠశాలకెళ్లింది. స్కూలు వదలగానే ఇంటికి వస్తుండగా థేమ్స్ నది సమీపంలో 2002 మార్చి 21న అపహరణ, ఆ తరువాత హత్యకు గురైంది. ఆమె శవాన్ని అదే ఏడాది సెప్టెంబరు 18న కనుగొన్నారు. హంతకుడు లెవీ బెల్‌ఫీల్డ్‌కు ఈ ఏడాది జూన్ 23న జీవితకాల శిక్షను కోర్టు విధించింది. ఈ కేసు విచారణ సందర్భంగా బాలిక తల్లిదండ్రులు, సాక్షుల పట్ల వ్యవహరించిన తీరు బ్రిటన్‌లో పెద్ద చర్చనీయాంశమైంది.

2002 మార్చి 21 సాయంత్రం మూడుగంటల సమయం. థేమ్స్ నదిపై ఉన్న హర్షమ్ స్టేషన్‌లో దిగాల్సిన డౌలర్ ఒక కేఫ్‌లో తన స్నేహితురాళ్లను కలుసుకొనేందుకు ముందు స్టేషన్ 'వాల్టన్'లో దిగింది. సాయంత్రం 3.47 నిమిషాలకు తన తండ్రికి ఫోన్ చేసి అరగంటలో ఇంటికి వస్తానని చెప్పింది. ఇల్లు దగ్గరే కావటంతో కాలి నడకన బయలుదేరింది. పద్దెనిమిది నిమిషాల తరువాత మామూలుగా తాను దిగాల్సిన స్టేషన్ సమీపంలోని ఒక బస్టాప్ వద్ద ఉన్న తన సోదరి జెమ్మా ఫ్రెండ్‌ను కలిసింది. ఆ మరుక్షణం స్టేషన్ రోడ్డులో ఉన్న సిసి టీవీలో డౌలర్ కదలికలు నమోదు కాలేదు. అంటే బస్టాప్ నుంచి బయలు దేరిన కొద్ది నిమిషాల్లోనే అపహరణకు గురైంది. రాత్రి ఏడు గంటల సమయంలో డౌలర్ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే వంద మంది పోలీసు అధికారులు, వాహనాలు, హెలికాప్టర్లతో నదీ పరిసర ప్రాంతాలను గాలించారు. టీవీలు, రేడియోల్లో ప్రసారం చేశారు. ఒక వేళ డౌలర్ ఇంటి నుంచి పారిపోయిందేమోనని భావించి తల్లిదండ్రులు ఇంటికి రావాలని విజ్ఞప్తులు కూడా చేశారు. తరువాత పోలీసుల సోదాల్లో డౌలర్ రాసిన ఒక లెటర్, నోట్స్ దొరికింది. దానిలో తాను సంతోషంగా లేనని అందువలన ఇల్లు వదలి పోవాలని భావిస్తున్నట్లు డౌలర్ రాసింది. డౌలర్‌ను ఎవరూ బలవంతంగా ఎత్తుకు పోలేదని వారం రోజుల తరువాత పోలీసులు ప్రకటించారు.

అయితే ఏప్రిల్ 23న థేమ్స్ నదిలో ఒక శవం కనిపించింది. అది డౌలర్‌ది అయి ఉంటుందని మీడియా ఊహించి రాసింది. చివరకు అంతకు ముందు ఏడాది క్రితం తప్పి పోయిన 73 సంవత్సరాల మెయిసే థామస్‌దిగా గుర్తించారు. జూన్ నెలలో తమ కుమార్తె ఆచూకీ తెలిపిన వారికి లక్ష పౌండ్ల బహుమానం ఇస్తామని రూపర్ట్ మర్డోక్ యాజమాన్యంలో నడుస్తున్న సన్ పత్రికలో ప్రకటన ఇచ్చారు. ఆమె మరణించి ఉండవచ్చని పోలీసులు చెబుతున్నా, తమ కుమార్తె ఎక్కడో ఒక చోట బతికే ఉంటుందని డౌలర్ తలిదండ్రులు భావించారు.

సెప్టెంబరు 18న హాంప్‌షైర్‌లోని ఎటెలే ప్రాంతంలో పుట్ట గొడుగులు సేకరించేవారికి మానవ అవశేషాలు కనిపించాయి. డౌలర్ దంతాల రికార్డుల ఆధారంగా హతురాలు డౌలర్ అని తేల్చారు గాని కారణాలను గనుగొన లేకపోయారు. అయితే ఆమె దుస్తులుగాని ఇతర వస్తువులుగాని అక్కడ లేవు. పోలీసులు అదృశ్యం కేసును హత్య కేసుగా మార్చి తిరిగి దర్యాప్తు ప్రారంభించారు. అందరు పోలీసుల్లాగానే వారు కూడా ముందు డౌలర్

మర్డోక్ సామ్రాజ్యం

మీడియాలో పని చేస్తున్నవారికి తప్ప బయటివారికి మర్డోక్ విశ్వరూపం అంతగా కనిపించదు. ఆఫ్రికా తప్ప అన్ని ఖండాలలోని ప్రధాన దేశాలలో మర్డోక్ నీడ కనిపిస్తుంది. ఆస్తుల విలువ 6000 కోట్ల డాలర్లు. తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఒక పత్రికతో ప్రారంభించి గత ఐదు దశాబ్దాలుగా అక్టోపస్ మాదిరి విస్తరిస్తూనే ఉన్నాడు. మనందరికీ తెలిసిన ట్వెంటియత్ సెంచరీ ఫాక్స్ సినిమా కంపెనీ మర్డోక్‌దే. ఇలాంటివి పదకొండు ఉన్నాయి. పదహారు టీవీ ఛానల్ గ్రూప్స్ ఉన్నాయి. వాటిలో ఒకటి మన దేశంలోని స్టార్ టీవీ. దీనికి తెలుగులో సితార సినిమా ఛానల్‌తో సహా 34 ఛానల్స్ ఉన్నాయి. చైనాలో కూడా దాదాపు ఇన్ని ఛానల్స్ ఉన్నాయి. అంటే మొత్తం 16 టీవీ కంపెనీలలో వివిధ భాషలలో ఎన్ని ఛానల్స్ ఉంటాయో ఊహించుకోవచ్చు. మనకు టీవీ ఛానల్స్‌ను అందించే సిటీ కేబుల్, ఇన్‌కేబుల్,హాత్‌వే మాదిరి కేబుల్ నెట్‌వర్క్‌లు 19 ఉన్నాయి. టాటా స్కైలో మర్డోక్‌కు వాటా ఉంది. ఇంటర్నెట్‌లో 14 డాట్‌కాంలు ఉన్నాయి.టీవీ కార్యక్రమాలను రూపొందించే, ఇతర ఆస్తులు 17 కంపెనీల రూపంలో ఉన్నాయి. వివిధ అంశాలపై 30 వార,పక్ష, మాస పత్రికలు వెలువడతాయి. ఆస్ట్రేలియాలో గల్లీ నుంచి జాతీయ స్థాయి వరకు 156 పత్రికలు, బ్రిటన్‌లో నాలుగు, అమెరికా, ఐరోపా, ఆసియాలో మరో 18 పత్రికలు ఉన్నాయి. మన దేశంలో మింట్ అనే ఆంగ్ల దిన పత్రికను ప్రారంభించాడు. ఇక జీటీవీ వంటివి కొంతకాలం మర్డోక్‌తో కలిసి కార్యక్రమాలను ప్రసారం చేసి విడిపోయినవి అనేక దేశాలలో పదుల సంఖ్యలో ఉన్నాయి. అందుకే మర్డోక్ అంటే పాలకవర్గ రాజకీయ పార్టీలు, నాయకులకు ఎక్కడ తమను రాజకీయంగా దెబ్బతీస్తాడోనని భయం. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీబ్లెయిర్ తొలిసారి ఆస్ట్రేలియా పర్యటనకు వచ్చినపుడు మర్డోక్ కూడా వెంట ఉన్నాడు. ఈ సందర్భంగా ఒక వ్యాఖ్యాత మర్డోక్ అంతకు ముందున్న ముగ్గురు ప్రధానుల కంటే శక్తివంతుడని పేర్కొన్నారు.



తండ్రిని అనుమానించి వేధించారు. మరుసటి ఏడాది మార్చి 23న ఇంట్లోని డౌలర్ దుస్తులకు ఉన్న ఒక వస్తువు ఆధారంగా డిఎన్‌ఏ పరీక్ష జరిపి ఒక పురుషుడు ఆ బాలికను కలిసినట్లు పోలీసులు భావించారు. అయితే మరింత విచారణ జరపగా అది కూడా కాదని తేలింది.

ఇదే సమయంలో పాల్ హూస్ అనే వ్యక్తి డౌలర్ తల్లిని చంపుతానని లేఖలు రాశాడు, డౌలర్‌ను కూడా తానే చంపానని వాటిలో పేర్కొన్నాడు. ఈ కేసులో అతడికి ఐదు సంవత్సరాల శిక్ష పడింది. ఇదే సమయంలో లియానే న్యూమాన్ అనే మరొకడు డౌలర్ తలిదండ్రులకు, పోలీసులు, స్కూలుకు అనేక సార్లు ఫోన్ చేసి డౌలర్ మాదిరి మాట్లాడాడు. చివరకు బయట పడి ఏప్రిల్‌లో ఐదునెలల జైలు శిక్షకు గురయ్యాడు. ఈ లోగా గారీ ఫార్ అనే మరొక వ్యక్తి న్యూమాన్ మాదిరి అందరికీ ఇ మెయిల్స్ పంపి డౌలర్‌తో వ్యభిచారం చేయించేందుకు దేశం నుంచి పోలాండ్‌కు తరలించారని, దాన్ని కప్పి


కుటుంబ సభ్యులతో మర్డోక్

పుచ్చుకొనేందుకు హత్య చేసినట్లు కథలు అల్లారని పేర్కొన్నాడు. అయితే ఫార్ ఒక తీవ్ర మానసిక రోగిగా గుర్తించి బయట ఉంటే పౌరులను ఇబ్బంది పెట్టే అవకాశం ఉందంటూ 2006 అక్టోబరు 19న మానసిక ఆరోగ్య చట్టం కింద కోర్టు జైలు శిక్ష వేసింది.

ఐదు సంవత్సరాల తరువాత 2008 ఫిబ్రవరి 25న లెవీ బెల్‌ఫీల్డ్ అనే వ్యక్తిని డౌలర్ కేసులో ప్రధాన అనుమానితుడిగా పోలీసులు గుర్తించారు. చివరకు గతేడాది అక్టోబరు 6న అపహరణ, హత్య, సాక్ష్యాలు లేకుండా చేశాడనే నేరాన్ని మోపారు. ఈ ఏడాది మే 10న విచారణ ప్రారంభించి జూన్ 23న నేరం జరిపినట్లుగా నిర్ధారించి జీవిత శిక్ష వేశారు. బెల్ ఫీల్డ్ మరో 11 సంవత్సరాల బాలికను కూడా అపహరించేందుకు ప్రయత్నించినట్లు ఉన్న కేసును కూడా కొనసాగించాలని జడ్జి ఆదేశించారు. దీంతో ఈ కేసుకు మరోసారి పెద్ద ప్రాచుర్యం వచ్చింది. జూన్ 30 బిబిసిలో తల్లిదండ్రులు, దర్యాప్తు అధికారులతో ఇంటర్వ్యూ జరిపి ఒక కార్యక్రమాన్ని ప్రసారం చేశారు. కౌమార ప్రాయంలో ఉన్న బాలికలతో తన వాంఛలను తీర్చుకొనే బెల్‌ఫీల్డ్ బలహీనతలను నమోదు చేసేందుకు అనుమతించలేదని పోలీసులు చెప్పారు.

ఈ ఉదంతం బయటకు రాగానే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కనీసం 3,870 మంది ప్రముఖులు బాధితులుగా ఉన్నట్లు చెబుతున్నారు. ఈ వార్తలు వచ్చిన తరువాత న్యూస్ కార్పొరేషన్ వాటాల ధరలు పతనమై 600 కోట్లడాలర్ల మేరకు విలువ పడిపోయింది. బ్రిటీష్ స్కై బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీలో 71శాతం వాటాలను కొనుగోలుకు రంగం సిద్ధం చేసుకున్న మర్డోక్ మాఫియాకు ప్రభుత్వ అనుమతి నిరాకరణతో మతిపోయింది. వెంటనే లండన్‌లోని మిలి డౌలర్ ఇంటికి వెళ్లి మర్డోక్ క్షమాపణ చెప్పి వచ్చాడు. న్యూస్ ఆఫ్‌ది వరల్డ్ పత్రికను మూసివేశాడు. న్యూస్ ఆఫ్‌ది వరల్డ్‌ను మూసివేయగానే సంపాకురాలిగా ఉన్న రెబెకాకు 35లక్షల పౌండ్లు పరిహారంగా చెల్లించారు. మరో ఎడిటర్‌కు 20లక్షలు, ఇద్దరు లాయర్లకు 30లక్షల పౌండ్ల వంతున చెల్లించిన కంపెనీ సాధారణ ఉద్యోగులతో బేరసారాలకు దిగి కంపెనీ వ్యవహారాలను బయటపెడితే అసలు ఇచ్చేదేమీ ఉండదని బెదిరిస్తోంది.

మర్డోక్ కుమారుడు జేమ్స్ కూడా అరెస్టయ్యేవారిలో ఉన్నట్లు చెబుతున్నారు. అరెస్టయిన రెబెకా బ్రూక్స్ బ్రిటన్ మీడియాలో చెడునడతకు పెట్టింది పేరు. ప్రధాని డేవిడ్ కామెరాన్‌తో ఎక్కడబడితే అక్కడ దర్శనమివ్వటంతో వారి మధ్య బయటకు కనిపించే దానికంటే మరింత సన్నిహిత సంబంధాలున్నట్లు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. అందువలన ఆమె నోరు విప్పితే కామెరాన్ పరిస్థితి ఏమిటన్నది ప్రశ్న. అన్ని రోడ్లూ రోమ్‌కే అన్నట్లు గత రెండు సంవత్సరాలుగా నానుతున్న ఫోన్ కుంభకోణం ఇప్పుడు 10 డౌనింగ్ స్ట్రీట్ వైపు దారి చూపుతున్నది. ప్రధాని కామెరాన్‌కు మర్డోక్ పత్రికలు, ఒక సంపాదకురాలు రెబెకా బ్రూక్స్‌తో ఎంత విడదీయరాని సంబంధం ఉందంటే పదవిలోకి వచ్చిన ఏడాది కాలంలో 26 సార్లు కంపెనీ ప్రతినిధులను కలుసుకున్నాడు. ఇతర ఏ పత్రికా సిబ్బందికి ఇలాంటి అవకాశం

భారత్... ఆంధ్రా మర్డోక్‌లు

రూపర్ట్ మర్డోక్ తీరుతెన్నులను గమనించిన తరువాత మన దేశంలో కూడా అనేక మంది అభినవ మర్డోక్‌లు తయారయ్యారు. మన రాష్ట్రంలోని రెండు సంస్థలు దేశవ్యాపితంగా దాదాపు అన్ని భాషల్లో తమ ఛానళ్ల తెరిచాయి. వాటిలో ఒక సంస్థ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాను కోరినంత సొమ్ము ముట్ట చెప్పేందుకు సిపిఎం, వామపక్షాలు తిరస్కరించటంతో పనిగట్టుకొని విషప్రచారం జరిపింది. ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకుడు ఐదు ఛానల్స్‌లో వాటాలు కొనుగోలు చేశారన్నది వార్త. కొన్ని పత్రికలు, కొన్ని ఛానళ్ల మీద ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అయితే వాటికి భయపడటం ఒకటైతే తాము కూడా అక్రమాలకు పాల్పడటంతో తేలుకుట్టిన దొంగల మాదిరి అనేక మంది ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావటం లేదు. వాటాలు కుదరకగాని లేదా మరొకరికి అవకాశం లేకుండా చెయ్యాలన్న బెదిరింపుతోగాని ఒక బాబా వ్యవహారంలో రెండు పత్రికల మధ్య బహిరంగపోరు జరిగిన విషయం తెలిసినదే. పక్కనే ఉన్న తమిళనాడులో కరుణానిధి కుటుంబం మెజారిటీ ఛానళ్లపై ఆధిపత్యం వహించేందుకు, కేబుల్ నెట్‌వర్క్‌ను పెంచుకొనేందుకు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఏకంగా ప్రతి కుటుంబానికి కలర్ టీవీల పందారం చేసిన విషయం తెలిసినదే.జీటీవీ, మరికొన్ని సంస్థలు అటు సినిమా, టీవీ, డిష్, కేబుల్ నెట్‌వర్క్‌లను కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న విషయం తెలిసినదే. టీవీ ఛానళ్ల గుత్తాధిపత్యంతో బెంబేలెత్తిన రాజకీయ పార్టీలు కనీసం తమ ప్రచారం తామైనా చేసుకొని ప్రజలకు చేరువయ్యేందుకు స్వంత ఛానళ్లను ప్రారంభించిన విషయం తెలిసినదే.

రాలేదు. ఫోన్ సంభాషణలు సరేసరి లెక్కేలేదు. బకింగ్‌హాం షైర్ పర్వత ప్రాంతాలలోని బ్రిటీష్ ప్రధానుల గ్రామీణ విడిదిని 'చెకర్స్ కోర్టు' అంటారు. ఈ విడిదికి కామెరాన్ తనకు విశ్వాసపాత్రులనదగిన సీనియర్ మంత్రివర్గ సహచరులను కూడా ఆహ్వానించటం అరుదు. అలాంటిది రెబెకా బ్రూక్స్‌ను ఏడాదిలో రెండుసార్లు వెంటతీసుకుపోయాడు. బ్రిటీష్ స్కై బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీలో మెజారిటీ వాటాలను కొనుగోలు చేయాలని నిర్ణయించిన తరువాత మర్డోక్ కుమారుడు జేమ్స్‌ను కూడా ఈ విడిదికి అతిథిగా కామెరాన్ ఆహ్వానించాడు. క్రిస్మస్ సందర్భంగా రెండుసార్లు కామెరాన్-రెబెకా కలుసుకున్నపుడు రూపర్ట్ మర్డోక్ కూడా వచ్చాడు. ఈ ఏడాది మే నెల నుంచి ఇంతవరకు కామెరాన్ 15 సార్లు మర్డోక్ పత్రికల సంపాదకులు, ఇతర అధికారులతో ప్రయివేటు సంభాషణలు జరిపినట్లు రికార్డులలో ఉంది. ఇవిగాక మూడు విందులు, ఐదుసార్లు ఇతర మర్డోక్ కంపెనీ కార్యక్రమాల్లో పాల్గొన్నాడు.

ఇంతకీ ఈ కుంభకోణం ఎలా బయటకు వచ్చింది?

ఈ ఉదంతంలో అరెస్టయిన వారిలో ప్రధాని కామెరాన్ మీడియా అధికార ప్రతినిధిగా ఉన్న ఆండీ కొల్సన్ ఒకడు. కొల్సన్ గతంలో న్యూస్ ఆఫ్‌ది వరల్డ్ పత్రిక సంపాదకుడిగా పని చేసినపుడు చట్టం అనుమతించిన మేరకు తాము పోలీసులకు కూడా డబ్బు చెల్లించి వార్తల సేకరణకు ఉపయోగించుకున్నట్లు విచారణలో చెప్పాడు. ఇతగాడి హయాంలోనే సినిమా తారలు జూడీ లా, సియన్నా మిల్లర్ ఫోన్లను దొంగచాటుగా విని వార్తలు రాయించటం, 2007లో జరిగిన లండన్ బాంబింగ్ బాధితుల ఫోన్ల టాపింగ్ జరిగింది. ఆ తరువాత టోరీ పార్టీ ప్రచార బాధ్యతను, తరువాత ప్రధాని కామెరాన్ అధికార ప్రతినిధిగా ఉన్నాడు. ఫోన్‌లను దొంగచాటుగా వింటున్నట్లు వచ్చిన ఆరోపణలపై గతంలో కూడా విచారణ జరిపారు. అయితే ఏమీ లేదని తేల్చారు. గత రెండు సంవత్సరాలుగా గార్డియన్ పత్రిక ఈ కుంభకోణంపై కేంద్రీకరించి వార్తలు రాస్తున్నది. అది పత్రికల మధ్య పోటీగాను, మీడియా నైతిక విలువలకు సంబంధించిన అంశంగానే పరిగణించారు. పాల్ స్టెఫాన్సన్ వంటి ఉన్నత పోలీసు అధికారి రాజీనామా చేయటంతో ఇప్పుడు అంతకంటే పెద్ద అంశంగా భావిస్తున్నారు. గార్డియన్ పత్రిక ప్రచురించిన అంశాలపై దర్యాప్తు జరిపి నిజాల నిగ్గుతేల్చాలని 2009లో బ్రిటన్ ఉగ్రవాద వ్యతిరేక విభాగ పోలీసు అధికారి జాన్ ఏట్స్‌ను ప్రభుత్వం నియమించింది. బాధ్యత స్వీకరించిన కేవలం పన్నెండు గంటల్లోనే కొత్త రుజువులుగానీ, ప్రచురించిన సమాచారాన్ని పరిశోధించాల్సిన అవసరం గాని లేదని ప్రకటించేశాడు.ఈ పెద్దమనిషి కూడా ఏక్షణంలో అయినా పదవిని వదులు కోవాల్సిందే.

న్యూస్ ఆఫ్ ది వరల్డ్ పత్రిక యాజమాన్యం ముగ్గురు వ్యక్తులకు పదిలక్షల పౌండ్ల చెల్లింపునకు ఒక చెక్ జారీ చేసిందని గార్డియన్ పత్రికకు ఉప్పందింది. దాని డిప్యూటీ ఎడిటర్ ఇయాన్ కట్జ్ పర్యవేక్షణలో ఇయాన్ స్నేహితుడు, గార్డియన్ పత్రికకు ఫ్రీలాన్సర్‌గా వ్యాసాలు, వార్తలు అందించే నిక్ డేవీస్ ఫోన్ కుంభకోణ వార్తలను గార్డియన్‌లో రాశాడు. వాటిపై పార్లమెంటరీ కమిటీ విచారణ జరిపి పసేమీ లేదని తేల్చింది. నిక్ డేవీసే మిలీ డౌలర్ ఫోన్ బాక్సును న్యూస్ ఆఫ్ దివరల్డ్ పత్రిక దొంగచాటుగా విప్పి నిండిపోయిన సమాచారాన్ని తొలగించి కొత్త సమాచారానికి చోటు కల్పించిందని, డౌలర్ అపహరణ కేసులో కొత్త సమాచారం ఆమె ఫోన్-ఇంటర్నెట్ బాక్సుకు వస్తుందని, దానిని ఉపయోగించుకొని తాము సంచలనాత్మక, బ్రేకింగ్ న్యూస్ ఇవ్వాలని మర్డోక్ పత్రిక సిబ్బంది ప్రయత్నించారని నిక్ డేవిస్ ఈనెల 4న గార్డియన్ పత్రికలో వెల్లడించాడు. అయితే ఆ సమాచారం ఎలా వచ్చిందో, వనరు ఏమిటో వెల్లడించేందుకు గార్డియన్ పత్రిక తిరస్కరించింది. దీనిపై విచారణ జరిపిన లండన్ పోలీసులు వాస్తమేనని నిర్ధారించారు. ఈ ఉదంతమే ఇప్పుడు అనూహ్య పరిణామాలు, మలుపులు తిప్పుతోంది.

అమెరికా ఎందుకు విచారణ జరుపుతోంది?

మర్డోక్ మీడియా సామ్రాజ్యం అమెరికాలో కూడా విస్తరించింది. జోయెల్ కెలిన్ అనే పెద్ద మనిషి న్యూయార్క్‌లో పాఠశాలల ఛాన్సలర్‌గా పని చేశాడు. మర్డోక్ కంపెనీ న్యూస్ కార్పొరేషన్ ఒక వ్యాపార సంస్థను కొనుగోలు చేసింది. ఆ సంస్థ డైరెక్టర్‌గా జోయల్ చేరిన తరువాతే ఈ లావాదేవీ నడిచింది. ఎలాంటి టెండర్లు లేకుండా పాఠశాల పిల్లల వివరాలను సేకరించే ఒక కాంట్రాక్టును ఆ సంస్థ పొందింది. మర్డోక్ మీడియా ఫోన్ కుంభకోణం వెల్లడి కావటంతో అమెరికన్ తల్లిదండ్రులు తమ పిల్లల వివరాలన్నీ న్యూస్ కార్పొరేషన్ చేతుల్లోకి వెళ్లాయని భయపడుతున్నారు. విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆరోపణలతో పాటు న్యూయార్క్ నగరంలో సెప్టెంబరు 11న ఉగ్రవాదులు విమానాలతో పేల్చిన ప్రపంచ వాణిజ్యకేంద్ర శిధిలాలలో మరణించిన వారి బంధువుల ఫోన్లను కూడా దొంగతనంగా విన్నారనే ఆరోపణలు రావటంతో అక్కడి ప్రభుత్వం ఎఫ్‌బిఐ విచారణకు ఆదేశించింది.

దొంగే పోలీసుల సలహాదారు !!

ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు గలిగిన వారిలో స్కాట్‌లాండ్ యార్డు పోలీసులున్నారు. అలాంటి వారిని కూడా మర్డోక్ తన మాయాజాలంతో బుట్టలో పడవేశాడు. ఫోన్ కుంభకోణం గురించి గార్డియన్ పత్రిక కథనాలు ప్రచురించినపుడు తాము న్యూస్ ఆఫ్‌ది వరల్డ్ మాజీ డిప్యూటీ ఎడిటర్ నెయిల్ వాలిస్‌ను ప్రజా సంబంధాల సలహాదారుగా నియమించుకుని పరిశీలించామని,అవన్నీ ఆధారాలు లేనివని గార్డియన్ సంపాదకవర్గాన్ని ఒప్పించేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ వాలిస్ ఫోన్ కుంభకోణ సమయంలో సంపాదకుడిగా ఉండి, ఇప్పుడు జైల్లో ఉన్న ఆండీ కొల్సన్‌కు సహాయకుడిగా ఉన్నాడు. గార్డియన్ పత్రిక రాసిన అంశాలపై వాలిస్ మీకు ఇచ్చిన సలహా ఏమిటి? తమతో చర్చల సందర్భంగా అతనిని నియమించుకున్నట్లు ఎందుకు చెప్పలేదన్న ప్రశ్నకు పోలీసుల వద్ద జవాబు లేదు. ★

లాంగ్‌బెల్ మోగింది.. ఒక క్షణంలోనే.. పిల్లలందరూ నిండుగా పూసిన పూలచెట్టు నుంచి ఒక్కసారే రాలుతున్న పువ్వుల్లా జలజలా బయటకు వచ్చారు. గోపి కూడా అదే స్కూల్లో చదువుతున్నాడు. పుస్తకాల బ్యాగ్ వీపుకు తగిలించుకుని చాలా ఉత్సాహంగా ఇంటికి బయల్దేరాడు. వాడికి చదువంటే చాలా ఇష్టం. బాగా చదువుకుని పెద్ద ఉద్యోగం చేస్తున్నట్లు ఎప్పుడూ కలలు కంటూ ఉంటాడు. అంతేకాదు చాలా ఉన్నతంగా ఊహించుకుంటూ ఉంటాడు కూడా. ఈరోజు కూడా అలాగే వాడు ఇంటికి వెళుతూ ఆలోచిస్తూ అడుగులు వేస్తున్నాడు. 'తను బాగా చదువుకుని, అన్నింటిలో ఫస్టున పాసయ్యి, కలెక్టరయినట్లు.. మంచి సూటూ, బూటూ వేసుకొని, టై కట్టుకొని, ఆఫీసుకు కారులో వెళుతున్నట్లు ఊహించుకుంటున్నాడు. అలా ఊహించుకుంటున్న వాడి పెదవులపై చిన్న చిరునవ్వు మెరిసింది. కుడి చేత్తో క్రాఫ్ సరిజేసుకొంటూ జారిపోతున్న బ్యాగ్‌ను భుజాలపైకి సరిజేసుకొన్నాడు. రెండు చేతుల్తో నలిగిన షర్టు మడతల్ని సరిజేసుకుంటూ కిందకు లాక్కొన్నాడు. వాడెంత సరిజేస్తున్నా నాసిరకం గుడ్డ కావడాన షర్టు చివర్లు ముడతలు ముడతలుగా పైకి ముడుచుకుపోతుంది. అలాగే లాక్కుంటూ, జారిపోతున్న బ్యాగ్‌ను పైకి ఎగదోసుకుంటూ నడుస్తున్నాడు.



విజయం

- శాంతిశ్రీ

గోపి వాళ్ల ఇంటి దగ్గరలోకి వచ్చాడు. ఈలోపు ఇంట్లో నుండి ఒక గిన్నె విసురుగా వచ్చింది. కొద్దిలో తప్పించుకున్నాడు. వంగొని ఆ గిన్నెను అందుకుని లేచాడు. లోపల నుండి తండ్రి సుబ్బయ్య అరుపులు వినిపిస్తున్నాయి. తల్లి పోచమ్మ ఏడుస్తోంది. పరుగు పరుగున ఇంట్లోకి వెళ్లాడు. నాన్న అమ్మ జుట్టు పట్టుకుని తంతున్నాడు. 'డబ్బులడిగితే.. సారాకైతే ఇవ్వనంటావు? ఎంత పొగరే నీకు.. నువ్వే సంపాయిత్తున్నావని మాలావు ఇది నీకు.. నిన్నడగుతున్ననే గందా నీకంత అలుసు.. సంపాయిచ్చింది నాక్కాగపోతే ఇంకెవరికి పెడతావే.. నీ... తాగిందంతా నీతో కొట్లాడటానికే సరిపోతుందే.. నీ..ీ మ్మా.. మత్తంతా పోయింది... ఇవ్వే.. ఇవ్వు...' అంటూ తిడుతూనే ఆమెను ఈడ్చి ఈడ్చి కొడుతున్నాడు...'

అంతే గోపీకి కోపం కట్టలు తెంచుకుంది.. తన చేతిలోని బ్యాగు, గిన్నె అన్నీ కిందపడేశాడు. పరుగున వెళ్లి తన చిన్న చేతులతో అమ్మను తండ్రి చేతిలో నుండి విడిపించే ప్రయత్నం చేస్తున్నాడు. వాడి బలం సరిపోవడం లేదు. లాభంలేదని తండ్రి కాళ్లు పట్టుకుని లాగాడు. అంతే.. పట్టుతప్పి కిందపడిపోయాడు. సుబ్బయ్య ఆగ్రహోద్రిక్తుడయ్యాడు. 'ఓర్నీ గింత లేవు.. నాకే ఎదురు మళ్లుతావురా? వాడి చొక్కా పట్టుకుని పైకి లేపి, కింద పడేశాడు. దబ్బున పడిపోయాడు గోపి.

పరుగున వచ్చి వాడిని అక్కున చేర్చుకుంది పోచమ్మ. 'కింద మట్టినేల అవటాన దెబ్బ తగన్నేదు. అదే ఆ పక్కన పడుంటే మంచం కోడు తగిలితే పిల్లాడు.. ఏమైపోనూ..?' అంటూ ఏడుస్తూ.. 'రోజు రోజుకూ మనిషివన్న ఘానం లేకున్నా పోతాంది నీకు..' అన్న ఆమె మాట పూర్తికాకముందే ఆమెను మళ్లీ జుట్టు పట్టుకుని బరబరా ఈడ్చి కాలుపెట్టి ఇష్టానుసారం తంతూ.. 'ఏమైద్దే.. పోతే పోతాడు.. పోనీ.. ఎదవా.. నాకు డబ్బులియ్యమంటే నీ... వ్వా.. ఏం గొడవ చేత్తున్నారే.. అమ్మాకొడుకూ.. అంటూ వంగోబెట్టి వీపుమీద దబీ దబీమని గుద్దుతున్నాడు..

గోపీకి బాగా కోపం వచ్చింది.. 'అమ్మ మాట్లాడిందాంట్లో తప్పేముంది? నువ్వు నిజంగా మనిషివి కావు. జంతువు కూడా కావు. అవే నయం నీకన్నా. నిన్నసలు పోలీసులకు అప్పజెప్పాలి..' అన్నాడు. అంతే సుబ్బయ్య పోచమ్మను తోసేసి గోపి గొంతు పట్టుకున్నాడు... నీకెక్కడ్నుంచి వచ్చిందిరా ఇంత ధైర్యం. మీ అమ్మ డబ్బులన్నీ నీ చదువుకే తగలేత్తుందిరా..? ఆ చదువు చదివే నీకింతగా నోరు లెగుత్తాంది. అది లేకపోతేనే నువ్వు నా మాట వినేది. ఇప్పుడే ఇట్టా ఎదురు మళ్లుతున్నావు. ఇక ముందు ముందు ఇంకేం చేత్తావో..? అని వాడిని నెట్టేసి... వాడి బ్యాగులోని పుస్తకాలన్నీ తీసి పొయ్యిలో పడేశాడు. అంతే ఆ పుస్తకాలన్నీ భగ్గుమని అంటుకుని, మంటలు పైకి లేచాయి.

ఆ దృశ్యం చూసిన గోపీకి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. తన కలలన్నీ తన కళ్లముందే కాలిపోతుంటే.. వాడికి ఆ మంటలు తన గుండెలో మండుతున్నట్టే అనిపించింది. తనకెంతో ఇష్టమైన పుస్తకాలు మసైపోతుంటే.. వాడి కళ్లు ధారాపాతంగా కారిపోతున్నాయి.. పరుగున అమ్మ దగ్గరకు వెళ్లి ఆమె కాళ్లను చుట్టేసి బోరుమన్నాడు. అలా ఎంతసేపు ఏడ్చాడో వాడికే తెలియదు. 'ఇలా ఎన్నాళ్లు..? నాకు ఊహ తెలిసిన దగ్గర నుండి అయ్య ఇట్టాగే అమ్మను కొడుతున్నాడు. ఎప్పుడో అయ్య దెబ్బలకి అమ్మా నేనూ చచ్చిపోయినా చచ్చిపోవచ్చు.. అసలు అయ్య అమ్మనెందుకు కొడుతున్నాడు? తాగొచ్చి ...ఆ ... దీనంతటికీ అయ్య తాగుడే కారణం.. అది లేకపోతే అయ్య చాలా మంచోడు.. ఎలా అయ్యను తాగకుండా చేసేది..?' అలా మనస్సులో మధనపడుతున్న వాడి బుర్రలో మెరుపులాంటి ఆలోచన వచ్చింది.. వెంటనే వాళ్ల అమ్మను వదిలి కళ్లు కూడా తుడుచుకోకుండా.. చాలా ఆవేశంగా బయటకు అడుగులేశాడు.. తన స్నేహితుడు రాము వాళ్ల ఇంటికి వెళ్లాడు. బయటే నిలబడి.. 'రామూ! రామూ!' అంటూ పిలిచాడు. రామూ పరిగెత్తుకుంటూ బయటకు వచ్చాడు. 'ఏంట్రా?' అంటూ తన స్నేహితుడి భుజాలు పట్టుకుని కుదుపుతూ అడిగాడు. వాడి కళ్లు వర్షిస్తూనే ఉన్నాయి. 'ఏంట్రా? ఏమైందిరా..?' అంటూ స్నేహితుడు అడుగుతుంటే అప్పుడు నోరు విప్పాడు... 'రేపట్నుండి నేను బడికి రావటం లేదురా. ఈ ఊళ్లో సారా దొరక్కుండా చేయాలిరా? అది జరిగే వరకూ నేను బడికి రాను..' అంటూ ఇంట్లో జరిగిన విషయమంతా స్నేహితుడికి వివరించాడు.

'నువ్వు స్కూలుకు వెళ్లకపోతే ఊళ్లోకి సారా రాకుండా ఉంటుందా? మీ నాన్నలాంటివాళ్లు తాగకుండా ఉంటారా?' అడిగాడు రాము. 'నువ్వన్నది కరెక్టేరా?.. అయితే నా ఆలోచన బడికి వెళ్లకుండా ఉండటం కాదురా!' అన్నాడు గోపి. 'మరి ఏం చేస్తావు?' అడిగాడు రాము. 'మీరంతా కలిసి వస్తే అందరం కలిసి మన ఊరికి సారా రాకుండా చేద్దాం రా!' అన్నాడు గోపి. వాడు అలా అంటున్నప్పుడు వాడి కళ్లు పత్తికాయల్లా విచ్చుకుని, వాడి మొహంలో పట్టుదల, సాధిస్తానన్న విశ్వాసం కనిపిస్తోంది. 'ఎలా రా? మన వల్లవుతుందా?' సందేహంగా అడిగాడు రాము. 'మా ఊరికి సారా వద్దు' అని పలకలపై రాసి మెయిన్‌రోడ్డుపై అడ్డంగా కూర్చుందాం రా!' అంటూ గోపి తన ఆలోచన చెప్పాడు. 'నీ ఆలోచన చాలా బాగుందిరా. అట్టాగే చేద్దాం.. పదా.. మన వాళ్లందర్నీ కలుద్దాం..!' అంటూ గోపి చేయి పట్టుకుని పరుగుతీశారు. ఇద్దరూ కలిసి మరికొందరి స్నేహితులకి విషయం వివరించారు. వాళ్లంతా 'అలాగే చేద్దాం' అన్నారు. అందరూ పలకలపై 'మా ఊరికి సారా వద్దూ' అంటూ రాశారు. ఆ పలకలు పట్టుకుని మెయిన్ రోడ్డు మీదకు వెళ్లారు. గోపి

ముందుగా రోడ్డుకు మధ్యలో పలక పట్టుకుని కూర్చున్నాడు. మిగిలిన వాళ్లంతా గోపిని అనుసరించారు. కొద్దిసేపటికి ఈ విషయం ఊళ్లో దావానలంలా వ్యాపించింది.

మహిళలంతా బిలబిలమంటూ ఇళ్లల్లో నుండి బయటకు వచ్చారు. అందరూ గుమిగూడి ఇదే విషయం చర్చించుకుంటున్నారు. కొందరు మహిళలు మరొక అడుగు ముందుకేసి చిన్నారులతో పాటు వారి వెనుకే కూర్చున్నారు. కొద్దిసేపటికే ఆ సంఖ్య పదుల నుండి వందలకు పెరిగిపోయింది. వీరి ప్రతాపానికి భయపడ్డాడా అన్నట్లు పడమటి కొండల వెనుకకు వెళ్లిపోయాడు సూర్యుడు. చీకటి పడటం ప్రారంభించింది. అయినా ఎవరూ వెనక్కు తగ్గే సూచనలు కనిపించడం లేదు.

కొద్దిసేపటికి ఈ విషయం పోలీసులకు తెలిసింది. జీపుల్లో రయ్యి మంటూ అక్కడకు వచ్చేశారు. 'ఎవడ్రా మీకు నాయకుడు?.. ఏ పార్టీ వాళ్లురా మిమ్మల్ని ఇక్కడ కూర్చోమంది..?' అంటూ లాఠీ రోడ్డు మీద రాస్తూ.. అటూ ఇటూ హడావిడిగా తిరుగుతున్నాడు ఎస్ఐ వెంకటస్వామి. 'నేనే..' అంటూ ముందుగా లేచాడు గోపి.. మిగిలినవాళ్లూ.. 'నేనే.. నేనే..' అంటూ లేచారు. వాళ్ల వెనుకే మహిళలూ లేచి 'నేనే... నేనే..' అంటూ నిలబడ్డారు.. 'ఏంట్రా మీకు నేనేమన్నా వెధవలాగా కనపడ్తున్నానా? ఎవడ్రా మీ నాయకుడు? చెప్పండి..లేకపోతే నా కొడుకుల్ని లోపలేసి తోమేస్తా..!' అన్నాడు.. కాదు అరిచాడు... మళ్లీ.. 'నేనే.. నేనే..' అంటూ ఒక్కసారే అందరూ నినాదాలు చేశారు.

'ఇంతకీ ఏంట్రా మీరనేది..? మీ ఊరికి సారా వద్దా..?' అన్నాడు ఎస్ఐ వెంకటస్వామి.

'అవున్ సార్..! మా ఊరికి సారా వద్దు..' అన్నాడు ముందు గోపి.. ఆ తర్వాత మిగిలినవాళ్లు గొంతు కలిపారు... 'ఇట్టా కూర్చుని అడిగేస్తే మేము అలా చేసేయాలా? ఇదేమన్నా ఆట అనుకుంటున్నారా?' అంటూ పెద్ద పెద్దగా అరవసాగాడు వెంకటస్వామి. వెంటనే కానిస్టేబుల్



వెంకటస్వామి దగ్గరగా వచ్చి చెవిలో.. 'సార్..! మీడియా ఇక్కడే ఉంది..' అన్నాడు.. అంతే కొంచెం సర్దుకున్నాడు వెంకటస్వామి.. 'అయితే ఇప్పుడేమంటారు...? అయినా ఇదేమన్నా ఇప్పుడికిప్పుడు అయ్యేదా ఏమన్నా..? లేచి ఇళ్లకుపోండి నాన్నా.. వెళ్లండి.. అమ్మా.. మీరన్నా చెప్పండి.. ఇదేమన్నా వెంటనే పరిష్కారమయ్యే సమస్యా? ఏమన్నానా? చూద్దాం.. చీకటి చూడండి ఎట్టా నల్లగా కమ్మేసిందో... పాములూ అయ్యి.. రాగలవు కూడా.. ఓ పక్కన ట్రాఫిక్ ఆగిపోయింది... లెగండి... ఈ సంగతి మేము పైవాళ్లకు తెలియజేస్తాంగా...' అంటూ బతిమలాడటం మొదలుపెట్టాడు వెంకటస్వామి.. 'కుదర్దు సార్..! కలెక్టర్‌గారు వచ్చి.. మా ఊరికి సారా ఆపేస్తాను అంటేనే మేము కదిలేది..' అని గట్టిగా తేల్చి చెప్పేసాడు గోపి.. అందరూ 'అవును... అవును.. కలెక్టర్ మా దగ్గరకు వచ్చి చెప్పాలి... చెప్పాలి...' అంటూ అందరూ మళ్లీ నినాదాలు చేయడం మొదలుపెట్టారు..

వెంటనే అక్కడ నుండే కలెక్టర్ ఈశ్వరరావుకి ఫోను చేశాడు వెంకటస్వామి... 'సార్...! ఇక్కడ పిల్లకాయలు.. ఆడమనుషులు.. రోడ్డుమీద అడ్డంగా కూర్చొని.. 'మా ఊరికి సారా వద్దు...' అంటున్నారు సార్.. ట్రాఫిక్ మొత్తం జామ్ అయిపోయింది. మీరు వచ్చి వాళ్ల ఊరికి సారా ఆపేస్తాను అంటేనే వీళ్లు లేస్తామంటున్నారు సార్..! మీరు వెంటనే బయల్దేరి రావాలి సార్..! పిల్లలు, ఆడోళ్లు చానా పట్టుగా ఉన్నారు సార్..! ఎంత నచ్చజెప్పినా.. మీరు వచ్చి చెప్పాల్సిందే అంటున్నారు...!' అన్నాడు.. అవతల కలెక్టర్ ఈశ్వరరావు ఏమన్నాడో ఫోను పెట్టేశాడు వెంకటస్వామి.. అటూ ఇటూ లాఠీ ఊపుతూ పచార్లు చేస్తున్నాడు.. టైము 12.25 అవుతుంది..

'వోర్నీ ఈ పిల్లకాయలకు ఆకలి, నిద్ర ఏమీ వేయటం లేదనకుంటా..? ఏందబ్బా వీళ్లకు ఇంత పట్టుదల... ?' అదే విషయం గోపిని లేపి అడిగాడు వెంకటస్వామి.. 'మా జీవితాలు నాశనమైపోతున్నాయి సార్.. మా అమ్మావాళ్లు కష్టపడి మాకింత బువ్వ పెట్టి స్కూలుకు పంపుతున్నారు. మేము బాగా చదువుకుని మీకు లాగా, కలెక్టర్‌లాగా అవ్వాలి సార్..! కానీ అలా అవుతామో లేదో గానీ.. ఈలోపు మా అమ్మల్ని, మమ్మల్ని మా అయ్యలే చంపేసేలాగున్నారు.. దీనికంతటికి కారణం 'సారా..! ఈ సారా మాకు లేకుండా పోతే.. మేము బడికి వెళ్లి బాగా చదువుకుంటాం.... మా అమ్మలు ఎప్పుడూ మా అయ్యల చేతుల్లో దెబ్బలు తినకుండా, ఏడవకుండా ఉంటారు. అదే సార్.. మాకు కావాల్సింది..? అందుకే ఈ పట్టుదల...' ఆవేశంగా కళ్లింత చేసుకుంటూ చెప్పటం ముగించాడు గోపి..

వెంకటస్వామికి ఒక్కసారి వీపు మీద ఎవరో గట్టిగా చరిచినట్లయ్యింది.. తన భార్యా, బిడ్డలు లకళ్లముందు మెదిలారు. తాను తాగి ఎన్నిసార్లు భార్యను కొట్టిందీ గుర్తుకొచ్చి సిగ్గుపడ్డాడు. వీళ్లు నా కళ్లు తెరిపించారు. అనుకుంటూ చెమర్చిన కళ్లను తుడుచుకుంటుండగా కలెక్టర్ ఈశ్వరరావు నల్ల కారులోంచి దిగాడు. వస్తూనే సరాసరి ఆ పిల్లల వద్దకు వచ్చాడు. వెంకటస్వామి విషయమంతా కలెక్టర్ వివరించాడు. గోపిని లేపి గుండెలకు హత్తుకున్నాడు ఈశ్వరరావు. 'అలాగే గోపి.. మీ ఊరికి సారా ఆపేస్తాను... ఇక్కడెక్కడా ఎటువంటి మత్తుపానీయాలు దొరకకుండా చేస్తాను.. సరేనా?' అంటూ వాళ్లకు నచ్చచెప్పాడు. 'కాదు సార్.. మీరిప్పుడే మాకు కాగితం రాసి ఇవ్వాలి' అంటూ పరుగున వెళ్లి ఇంట్లో ఒక పాత పుస్తకం పట్టుకుని వచ్చాడు. 'సార్...! నేను కూడా బాగా చదువుకుని మీఅంత అయ్యి.. ఇలాంటి కారు ఎక్కాలి... మీ చేత్తో ఈ బుక్కులో మీరిందాకన్న మాటలు రాసి.. సంతకం పెట్టండి సార్...!' అన్నాడు గోపి. వాడి ధైర్యానికి.. మాటలకు ఆశ్చర్యపోతూ... వాడి కోరికను కాదని.. వాడిలో అపనమ్మకం కలగనీయకూడదనుకున్నాడు. వెంటనే ఆ పుస్తకంలో రాసి సంతకం చేశాడు ఈశ్వరరావు.

'చాలా థ్యాంక్స్ సార్...!' అంటూ గోపి కలెక్టర్ చేయి అందుకుని తన చేయి కలిపి గట్టిగా పట్టుకుని ఊపాడు. అందరూ 'గోపీ! నువ్వు విజయం సాధించావురా?' అంటూ స్నేహితులు చుట్టుముట్టారు. 'నేను కాదురా.. మనమంతా.. మన ఊరే విజయం సాధించింది' అన్నాడు గోపి. 'అవును.. ఇది మన విజయం..' అంటూ అందరూ నినాదాలు చేశారు. పోలీసులు బయల్దేరారు. కలెక్టర్ ఈశ్వరరావు కారు ఎక్కుతుంటే.. అందరూ అలాగే నిలబడి.. చేతులూపుతూ ఆయనకు వీడ్కోలు పలికారు. ఆయన కూడా వారికి చేయి ఊపుతూ ముందుకు సాగిపోయాడు.. 'వెల్డన్ మై బోయ్...! ఐ యామ్ ప్రౌడాఫ్ యూ.. నీ లాంటి పిల్లవాడు ఊరికొక్కడున్నా చాలు...!' అనుకుంటూ జేబులో కర్చీఫ్ తీసుకుని కళ్లవెంట వస్తున్న ఆనందభాష్పాల్ని తుడుచుకున్నాడు ఈశ్వరరావు.

★

వ్హా... వ్హా...

అందమైన పాప

చిన్నారి: ఆంటీ! మీ బొజ్జలో ఏముంది?

ఆంటీ: అందమైన పాప వుందమ్మా.

చిన్నారి: అవునా...మరి అంత అందమైన పాపను మీరు ఎందుకు తినేశారు?

అనుపమ, గుంటూరు.

వికాసం



ఏదేని సమావేశంలో మనం మాట్లాడుతూ ఎవరో చేసిన ప్రతిపాదనకు 'క్షమించండి, నేను దానిలో భాగస్వామ్యం కాలేను' అన్నారనుకుందాం. తమాషా ఏంటంటే ఈ మాటలు ఎంతో రూపాంతరం చెంది జనంలో ప్రచారం అవుతాయి.మనం మాట్లాడే మాటలకు ఒక్కొక్కరు ఒక్కోరకంగా అర్థం తీసి సమాజంలోకి విడుదల చేస్తుంటారు. మాటలు స్పష్టంగా వున్నా ఎవరికి తోచిన విధంగా వారు వాటిని అర్థం చేసుకుంటారు. మాట్లాడే మనిషి మూడ్, ఆవేశం, సమయం, సందర్భాన్ని బట్టి మాట అర్థం మారిపోతుంది. నిజానికి 'మాటల' కారణంగానే ప్రపంచంలోని సంబంధాలు, అనుబంధాలు, స్నేహాల వంటివి కొనసాగుతున్నాయి, ఏర్పడుతున్నాయి.

శరీర భాష ఎంతో గొప్పది!

- సి.వి. సర్వేశ్వరశర్మ
ఫోన్ నెం: 9866843982
sarma.chavali@gmail.com

మాట్లాడేటప్పుడు మనిషి తన భావాలను ముఖ కవళికలను మారుస్తూ, శరీర భంగిమల్లో తేడాలు ప్రదర్శిస్తుంటాడు. ఇవన్నీ అప్రయత్నంగానే జరుగుతుంటాయి. చిరునవ్వు, చూపు, భంగిమలు, కంఠస్వరం, నడిచేతీరు మొదలైనవన్నీ శరీరభాషకు ప్రతిరూపాలే. ఆవలింతలు, గురక, నిట్టూర్పులు, కేకవేయడం, దుఃఖించడం, నవ్వు, ఈల మొదలైనవన్నీ సందర్భాలను బట్టి రకరకాల భావాలను ఎదుటివారికి తెలియజేస్తాయి. తలకట్టు, చర్మం రంగు, ఉపయోగించిన పెర్ఫ్యూమ్, వేసుకున్న డ్రెస్ వంటివి కూడా కొన్ని భావాలను ప్రసారం చేస్తాయంటారు నిపుణులు. మాట్లాడే తీరు, కంఠంలో మార్పులు, పిచ్, మాటల స్పీడు వంటివి కూడా మాటలకు మించి కొత్త అర్థాలను ఎదుటివారికి కలుగజేయగల్గుతాయి. ఈ సమాజంలో ప్రతి సెకను ఒకరినొకరు పరిశీలిస్తూనే ఉంటారు. ఈ సామాజిక అంచనాలకు దూరంగా ఎవరూ ఉండలేరు. ఒక మనిషి తోటివారితో ప్రవర్తించే తీరును బట్టి అతని వ్యక్తిత్వాన్ని సమాజం అంచనా వేస్తుంది. మనకు తెలియకుండా శరీరం ప్రదర్శించే భావాలు వ్యక్తిత్వ అంచనాను ప్రభావితం చేస్తాయి.

కథలు చెప్పే ముఖం!

శరీరంలో అతి ముఖ్యమైన భాగం ముఖం. మన ఆవేశాలు, భావాలు, ధోరణులు, అభిప్రాయాలు, దృక్పథాలు ముఖం ద్వారా ప్రదర్శిస్తుంటాం. మాటలతో నిమిత్తం లేకుండా మనిషిని చదివేందుకు ఈ ముఖం ఎంతగానో ఉపయోగపడుతుంది.

మనిషి ఏదైనా వర్తమానం వినేసరికి కళ్లు పెద్దవి చేయడం, పెదవులు కదపడం, కనుబొమలు ముడవడం, ముక్కుపుటలు ఎగురవేయడం వంటి చేష్టలు గుర్తిస్తుంటాం. ఆశ్చర్యం, అవమానం, స్వభావం, శ్రద్ధ, ప్రేమ, పూర్తిగా విషయంలో అంకితమవడం వంటివి ముఖంలో స్పష్టంగా గుర్తించగలం. మాటలతో నిమిత్తం లేకుండా సంతోషం, కోపం, నిరుత్సాహం వంటి లక్షణాలు ముఖం చూసి తెలుసుకోగల్గుతాం. ముఖ కవళికలు సులువుగా మారిపోతాయి. శరీరభాషలో కన్పించే 135 కదలికల్లో 80 కదలికలు ముఖంలో కన్పిస్తాయి. చిరునవ్వు ముఖంలో కన్పించే ఒక భావ ప్రకటన. నవ్వు సంతోషాన్ని తెలియజేస్తుంది. మర్యాదను ప్రదర్శించే చిహ్నంగా కూడా ఇది ఉపయోగపడుతుంది. ఎవరైనా కొత్త వ్యక్తి మనతో మాట్లాడే మిత్రుల వద్దకు వచ్చినప్పుడు అతని రాకను గుర్తించినట్లు తెలియజేసేందుకు చిరునవ్వు నవ్వుతాం.

కళ్లు చెప్పే భావాలు

మన ముఖంలో అత్యంత ప్రముఖమైనవి కళ్లు. కళ్లు శూన్యంలోకి చూస్తున్నట్లయితే అతడికి బోర్‌గా ఉందని, ఎదుటివ్యక్తి కళ్లల్లోకి అర్థంలేని విధంగా చూస్తుంటే అతడు చెప్పే విషయాలు వినడం లేదని స్పష్టమవుతుంది. కళ్లల్లోకి చూసి ఆహ్వానించడం వంటివి ఆప్యాయత, అనురాగం, స్నేహం వంటివి ప్రతిబింబిస్తాయి. కళ్లల్లోకి చూడకుండా మాట్లాడే వారు మీకు తెలియకుండా ఏదో దాస్తున్నారు. మోసం చేయడానికి వెరవరు అని అర్థమవుతుంది. ప్రేమించుకునేవారు కళ్లల్లో కళ్లు పెట్టి చూసుకుంటారు. మనిషి కోపం, అధికారం, భయం, పిరికితనం, ఆత్మవిశ్వాసం, ప్రేమ, చనువు వంటివి అతని కళ్లు ప్రదర్శిస్తాయి. అయిష్టత, వ్యతిరేకత, నొప్పి, ఆశ్చర్యం వంటి భావాలను కూడా కళ్ల ద్వారా ఇతరులు గ్రహించగల్గుతారు.

శరీర కదలికలను చదవడం

➽ శరీర కదలికలను చక్కగా చదివి భావాలను అర్థం చేసుకోవాలి. మీ భావాలను ఇతరులకు మాటల ద్వారా గాక మీ శరీర భాషద్వారా తెలియజేసేలా సాధన చేయాలి. ➽ అవసరమైతే మీ శరీర కదలికల తీరు తెన్నులను సవరించుకునేందుకు అద్దం ముందు నిల్చుని ప్రయత్నించాలి. మీ మనసులోని భావాలు శరీర కదలికల ద్వారా ప్రదర్శితం అవుతున్నదీ లేనిదీ మీరు బేరీజు వేసుకోవాలి. ➽ శరీర కదలికలను చదవడం నేర్చుకోవాలి. శరీర కదలికల భావాలు తప్పుగా అర్థం చేసుకోకూడదు. ➽ రకరకాల సందర్భాల్లో ఒకే మాట ఎటువంటి కంఠస్థాయిల్లో మాట్లాడతారో పరిశీలించాలి. మాటలు వాడుకలో హెచ్చుతగ్గులు భావాన్ని ఎలా మార్చి వేస్తాయో గమనించాలి. ➽ మనుషులు భిన్న భంగిమల్లో నడిచే రీతులు, చిత్ర విచిత్రంగా శరీరాన్ని కదిలించే రీతులను సునిశితంగా పరిశీలించాలి. వారు తమ సహచరులకు శరీరభాష ద్వారా ఎలా భావ ప్రకటనలు చేస్తున్నదీ గుర్తిస్తుండాలి. ➽ మనిషి మాట్లాడేటప్పుడు, శరీరాన్ని అభినయంతో భావాలు ప్రదర్శించేటప్పుడు వారు తీసుకునే సమయం, ఒకదానికి మరొక దానికి మధ్య ఉండే దూరం వంటివి పరిగణలోకి తీసుకుంటే వారు అంతర్ముఖులా, బహిర్ముఖులా, స్నేహశీలురా, శ్రద్ధతో ఉంటున్నారా అనే విషయాలు తెలుసుకోగల్గుతారు. ➽ ఎప్పుడు మనిషి కళ్లల్లోకి సూటిగా చూడక అతని నుదుటి వైపు చూడాలి. ఎదుటి వ్యక్తి తల దించుకుని కిందికి చూసేవరకు అతడి నుదిపై ఒక బిందువును కేంద్రీకరించి అటు చూస్తుండాలి. ఇలా చేయడం వల్ల మీలో ఆత్మవిశ్వాసం అధికమౌతుంది. ➽ మీ శరీర కదలికల్లో ఆత్మ విశ్వాసం, ఉత్సాహం ఉట్టి పడాలి. మీ మీద ఎదుటివారికి సదభిప్రాయం ఏర్పడడానికి మీ శరీర భాష 60 శాతం సహకరిస్తుందని మరువకూడదు. మేనేజ్‌మెంట్ ప్రతిభావంతంగా చేసేందుకు శరీరభాషకు మించిన ఆయుధం మరొకటుండదు.

★

సామరస్యపు సవ్వడి

ప్రపంచంలో మన దేశానికి ప్రత్యేక స్థానం ఉండటానికి ముఖ్య కారణం సర్వమత సౌభ్రాతృత్వ దేశమని పేరుపొందడమే! కలిసికట్టుగా జీవించడమే మన దేశానికున్న పెద్ద బలం. విడదీసి పాలించాలని కొందరు ప్రయత్నిస్తున్నా ఆ బలమే మనల్ని గట్టిగా పట్టి ఆపుతోంది. దాన్ని మరింత బలోపేతం చేయడానికి 'రాతిలో తేమ'లాంటి రచనలు మరింత తోడ్పడతాయి. దేశంలో మమేకమైపోయిన ముస్లిం ప్రజల గుండె చప్పుళ్ళు ఈ కథలు. మనకు తెలియని ఓ కొత్త లోకంలో విహరింపజేసిన సుమహారాలు. ఈ కథలు చదువుతుంటే చవులూరించే బిర్యానీ సువాసన ముక్కుపుటాలను సోకిన అనుభూతి. పదాల్లో, సన్నివేశాల్లో ముస్లింలకే ప్రత్యేకమైన షీర్‌కుర్మా గుభాళింపులు మన సొంతమైన సంతృప్తి. అలాగని ఈ కథల్లో హిందువులు లేరా అంటే ఎందుకు లేరు? పెన్నానది సాక్షిగా మహత్తరంగా ఉన్నారు. ఈ కథాసంపుటి 'రాతిలో తేమ' హృదయానికి హత్తుకునే పేరు. అందులోనే కవి ఆత్మ సగం అర్థమైపోతుంది. మిగతా సగం కథలు చదివితే తెలిసిపోతుంది. ఇందులోని ప్రతి కథకు ఓ ప్రత్యేకత ఉంది. రాతిగుండెలో ఊరిన చెమ్మకు రూపం 'రాతిలో తేమ', కరుకు హృదయంలో కానరాని వెన్నకు సాక్ష్యం 'ఆత్మబంధువు', గత వైభోగపు మసకబారిన చిహ్నాలు 'అలికిడి', రాజకీయ ఎత్తుగడల చిరునామా 'షేక్‌హ్యాండ్', బీదల బతుకుచిత్రం 'నిప్పూ... నీరూ...', హిపోక్రసీకి చెంపపెట్టు 'నాగరికం', పేద ముస్లిం జీవితాల దర్పణం 'ముజక్కర్', సామాన్య ప్రజానీకంలో ఉండే సామరస్యతకు ప్రతిరూపం 'ఇనామ్', 'నిలబడిన వాడ్ని నిలబెట్టడం కాదురా గొప్ప- పడిపోతున్న వాడ్ని ఆపుకుని నించోబెడ్తేనే గొప్ప' అనే అన్నదమ్ముల ఐక్యత 'ఫరిష్తే', 'మానవసేవే మాధవసేవ' అన్నా 'జకాత్' అయినా ఏ మతమైనా చెప్పేదొకటే తోటివారికి సాయపడటం అనే 'ఆనవాళ్ళు'... ఇలా ప్రతి కథనుండీ ఏదో ఒక నిజాన్ని తెలుసుకుంటాం. అలాగే 'దహేజ్'లో కట్నపిశాచి కోరలకు చిక్కిన సులేమాన్ ఆక్రోశం మనల్ని వెంటాడుతుంది. 'కంకర్'లో బాధ్యతలను తప్పించుకోలేని కరీముల్లా అశక్తత హృదయాన్ని కదిలిస్తుంది. 'ఇజ్జత్'లో కుటుంబంకోసం సత్తార్ ఆరాటం ఆసాంతం చదివిస్తుంది. 'అనుకూల శత్రువులు'లో సౌదీ వెళ్లినా గట్టెక్కనివ్వని కుటుంబ బాధ్యతలు ఎందరికో అనుభవంలోకొచ్చేదే! కష్టానికి కూతురి బతుకుకు ఉన్న లంకె 'నదీ కె పాల్' చదివితే మది చెమ్మగిల్లుతుంది. మంచితనం ఇంకా మిగిలేవుందని నిరూపించే 'వలీమా' కథ చాలు, రచయిత పరిశీలనాశక్తి తెలుసుకోడానికి! ఈ కథలు చదివాక శశిశ్రీకి తప్పక షుక్రియా చెప్పాలనిపిస్తుంది.

రాతిలో తేమ, శశిశ్రీ, వెల : 80/-, పేజీలు : 182, ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 4-1-435, విజ్ఞాన భవన్, అబిడ్స్, హైదరాబాద్, మరియు అన్ని విశాలాంధ్ర బుక్ హౌసులు

- కె.అరుణ

కొత్త పుస్తకాలు

ఆద్యంతం చదివించే 'వీక్షణం'

సమాజంలోని అనేక అంశాలను తడిమిన వ్యాస సంపుటి 'వీక్షణం'. సాయి లక్కరాజు నాల్గవ పుస్తకమిది. నేడు జోకర్‌గా చిత్రీకరించబడుతున్న తండ్రి పాత్రపై 'నానా బాధల నాన్న' వ్యాసం కంటతడి పెట్టిస్తుంది. కంప్యూటరే లోకమైన నేటి రోజుల్లో 'అంతా ఆన్‌లైనే' అనే వ్యాసం వింత పోకడలకు దర్పణంగా నిలుస్తుంది. 'తారుమారు – మారుతారు' వ్యాసంలో భవిష్యత్తులో భారత్ స్థానాన్ని తెలుపుతుంది. మరో వ్యాసం 'ఈ పిచ్చోళ్ళు మారరు'లో నేటి అమ్మానాన్నల పాత్రలను పరామర్శిస్తుంది. 'టైం పాస్' అన్న వ్యాసంలో యువత లక్ష్యాన్ని భుజం తడుతుంది. 'రాక్షస సంబంధాలు' అనే వ్యాసంలో నేడు కొందరు ఎందుకు రాక్షసులుగా మారుతున్నారో తెలియజేస్తుంది. 'సంతోషం – మహా సంతోషం, బ్యాలెన్స్ లేదు, చావడానికే టైం లేదు, ఎవరు హీరో' ఇలా ప్రతి వ్యాసం చదవదగ్గదే! పుస్తకం ప్రారంభించిన దగ్గర్నుండి చివరి వ్యాసం వరకు చదివే వారికి వేరే ధ్యాస రాదు. అదీ రచయితలోని ప్రత్యేకత.

వీక్షణం, సాయి లక్కరాజు, వెల : 50/-, పేజీలు : 120, ప్రతులకు : స్వరలయ వేదిక, 14-7-7, మారీసు పేట, తెనాలి - 522202, గుంటూరు.

- పి.టి. అవధాని



హెచ్ఐవి/ ఎయిడ్స్

మీ అవగాహనను పెంచుకోండి!

పెన్మెత్స సుబ్బరాజు

వెల : రూ. 70/-, పేజీలు : 94,

ప్రతులకు : నేత్రదాన ప్రోత్సాహక సంఘం, 1-122, చార్వాక భవనం జొన్నూరు -534265 పొన్నూరు మండలం, పశ్చిమగోదావరి.



మొగ్గతొడుగుతున్న విప్లవం

వెనిజులా

జోర్జ్ జార్ క్వెరా

వెల : రూ.20/-,

పేజీలు : 42,

ప్రతులకు :

ప్రజాశక్తి బుక్‌హౌస్, 1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్-20

ఎన్ను‌న్నాయ్!



చిన్నారులూ.. పైనున్న రెండు ఆకారాల్లో కొన్ని ఆంగ్ల అక్షరాలున్నాయి. ఆ రెండింటిలో అక్షరాలను కలిపి వీలైనన్ని ఎక్కువ పదాలను రాయాలి. ఎన్ని పదాలు రాస్తే అన్ని మార్కులు వచ్చినట్లు. మరి మొదలెట్టేస్తారా?

Answers: cab, gab, lab, tab, cad, fad, gad, lad, had, pad, sad, tad, cam, ham, tam, can, fan, pan, tan, cap, gap, lap, sap, tap, car, far, gar, par, tar, gas, has, cat, fat, hat, pat, sat, tat.

నలుపు తెలుపుల సరలగాడు

ఈ వారం చెప్పకోబోయే పక్షి పేరు మాగ్పీ రాబిన్. వాడుక భాషలో వాటిని సరలగాడు అంటారు. మగపక్షి నలుపు తెలుపు రంగుల్లో చాలా అందంగా కనిపిస్తుంది. దీని ఎక్కువగా తోకను పైకెత్తి ఆడిస్తుంది. మగపక్షుల్లో నల్లగా ఉండే భాగాలన్నీ ఆడ పక్షుల్లో గోధుమరంగులో ఉంటాయి. ఇవి ఎక్కువగా చిట్టడవుల్లో కనిపిస్తాయి. ఒంటరిగా గానీ, జంటగా గానీ కనిపించే ఈ పక్షులు చెట్లమధ్య, పొదల్లో నివసిస్తాయి. ఎంతో చక్కగా పాటలా వినిపించే వీటి అరుపు, ఒక్కోసారి చాలా పెద్దగా ఏడుస్తున్నట్లుగా ఉంటుంది. తమాషా ఏంటంటే అరిచినంతసేపు గొంతులో హెచ్చుతగ్గులకనుగుణంగా తోకను ఆడిస్తుంటాయి. పగలంతా చిన్నచిన్న విరామాలతో అరుస్తూనే ఉంటాయి. గూళ్లు కట్టేటప్పుడు అన్నింటికంటే తామే గొప్ప అన్నట్లు మగ పక్షులు రకరకాల విన్యాసాలను ప్రదర్శిస్తూ ఆడ పక్షులను ఆకర్షిస్తాయి. ఈ పక్షులు పండ్లను కూడా తింటాయి కానీ, ప్రధాన ఆహారం గింజలు. పచ్చగడ్డి, చిన్న చిన్న వేర్లు, వెంట్రుకలతో చెట్లమానుల్లో, ఇంటి చూరుల్లో, వీధి స్తంభాల మీద... ఎక్కడ వీలైతే అక్కడ కుదురులాంటి గూళ్లను కట్టుకుంటాయి.

విహంగం



బాలనేస్తాలు

నేర్చుకుందాం

పిల్లలూ! జీవితంలో ఎన్నో అడ్డంకులు, అవాంతరాలు వస్తుంటాయి. వాటిని చూసి భయపడి వెనకడుగు వేయకూడదు. ధైర్యంగా ముందుకు సాగిపోవాలి. ఈ నత్త గుల్లను చూడండి. మార్గమధ్యలో ఎదురైన ఆటంకాన్ని ఎంత చాకచక్యంగా అధిగమించిందో.



ఎలా దాటాలబ్బా...



మధ్యలో చాలా ఖాళీ ఉందే!? కానీ ప్రయత్నిద్దాం.



ఆ... ఎలాగోలా తల వరకు చేరుకున్నాను.



... మధ్య వరకు వచ్చేశాను



వావ్... కష్టపడి... కష్టపడి ఈ వైపుకు చేరానోచ్!!

భలే భలే బ్రేస్‌లెట్



హాయ్ ఫ్రెండ్స్.... మీక్కూడా బ్రేస్‌లెట్ అంటే ఇష్టమే కదూ. రంగురంగుల పూసలతో ఉండే మణికట్టు దారాలను ఎవరు మాత్రం ఇష్టపడరు చెప్పండి. చాలా తేలికగా అందమైన బ్రేస్‌లెట్ ఎలా తయారు చేయాలో నేర్చుకుందామా!

ఏమేం కావాలంటే...

రెండు మూడు రంగుల ఊలు దారాలు (ఎరుపు, ఆకుపచ్చ, బిస్కెట్ కలర్)

మీ కిష్టమైన రంగు పూసలు కొన్ని

ఎలా తయారు చేయాలంటే....

మీ చేతి చుట్టుకొలతకి రెండింతల ఊలు దారాన్ని తీసుకోవాలి. రెండు రంగుల దారాలైతే చక్కగా ఉంటాయి. రెండు దారాలను ఒకే సారి పట్టుకుని ఒక చివర ముడి వెయ్యాలి. ముడి వేసిన దగ్గర్నుండి రెండింటినీ ఒకదానికొకటి చుట్టుకుంటూ రావాలి. మధ్యమధ్యలో ముళ్లు వేసుకోవాలి. పూసలు పెట్టాలనుకుంటే ముడి వేయాలనకున్న దగ్గర పూసని ఆ రెండు దారాల్లో ఎక్కించి చిన్న ముడి వేయాలి. ఇలా చివరి వరకు చుట్టుకున్న తర్వాత రెండు చివర్లు కలిపి ముడి వేసుకోవాలి. అంతే అందమైన బ్రేస్‌లెట్ తయారైంది చూడండి.

మూడు రంగుల దారాలతో చేయాలనుకుంటే...

మూడు రంగుల ఊలు దారాలు తీసుకోవాలి. ఒకవైపు వాటి చివర్లు ముడి వేయాలి. ముడి వేసిన దగ్గర్నుండి జడ అల్లినట్లు చివరి వరకు అల్లుకోవాలి. మధ్య మధ్యలో ముడి వేసుకోవచ్చు, రంగు పూసలు కూడా పెట్టుకోవచ్చు. చూడండి దారాలతో ఎంత చక్కని బ్రేస్‌లెట్లు తయారౌతున్నాయో. ఫ్రెండ్‌షిప్ డే కూడా వస్తోంది కదా. వీటిని ఫ్రెడ్షిప్ బ్యాండుల్లా కూడా కట్టుకోవచ్చు. మీరే స్వయంగా తయారు చేసి మీ స్నేహితులకు కట్టి చూడండి. స్వయంగా తయారు చేసుకున్నందుకు మీకూ సంతోషంగా ఉంటుంది. మీ స్నేహితులూ అభినందిస్తారు.



చుక్కలు కలిపేద్దాం

నేస్తాలు! ఇక్కడ చుక్కల్లో దాక్కున్నదెవరో చెప్పకోండి చూద్దాం. ఏంటి తెలియడం లేదా? అయితే 1 నుంచి 67 వరకు చుక్కలు కలిపి చూడండి. తర్వాత వారికి రంగులద్దండే.

ఎవరి వయసు ఎంత?

ఒక ఇంట్లో తాత, తండ్రి, కొడుకు ఉన్నారు. వారి ముగ్గురి వయసు కలిపి వంద సంవత్సరాలు. విడివిడిగా ముగ్గురి వయసు చెప్పమని తాతని అడిగితే.... నా వయసు నా మనవడి కంటే 12 రెట్లు ఎక్కువ, మా అబ్బాయి వయసు నా మనవడి వయసు కంటే 7 రెట్లు ఎక్కువ అన్నాడు. ఇంతకీ వారి ముగ్గురి వయసు ఎంత ఉంటుందో చెప్పగలరా?

జవాబు: తాత వయసు 60 సంవత్సరాలు, తండ్రి వయసు 35 సంవత్సరాలు, మనవడి వయసు 5 సంవత్సరాలు.

రెండుతో 4 ఎలా?



హలో ఫ్రెండ్స్... ఇక్కడున్న మూడు చతురస్రాలను అవే అగ్గిపుల్లలతో ఐదు చతురస్రాలు చెయ్యాలి. ఏ పుల్లలు తీసి ఎక్కడ పెడితే ఐదు చతురస్రాలు వస్తాయో చూసి చకచకా పెట్టేయండి మరి.

మాటల కోట - 62

రూపకల్పన: కర్లపాలెం



అడ్డం :

1. ఇంధనములో డబ్బు (3)
3. శ్రీశ్రీ నిర్వహించిన ప్రశ్నలు- జవాబులు. సంక్షిప్తంగా (2)
5. 'ప్రభాను పిలువు (2)
7. సునీల్ గవాస్కర్ ముద్దుపేరు (2)
8. అభినేత్రి (2)
9. వెర్రికి ముందు పాడేది (2)
10. చిరుతపులి (2)
11. గోపరాజు రామచంద్రరావు గారి పొట్టిపేరు (2)
12. ముసల్మాను శ్రీమతి (2)
13. చందమామలో చుట్టం (2)
14. తెలుగులో ఓ.కే! (2)
15. ముక్కలుగా చింపకముందు బట్టను ఇలానూ అంటారు (2)
16. చద్దిబువ్వ (3)
17. భజంత్రీలు (2)
18. దాచిపెట్టు (2)
19. గిన్నిస్ రికార్డు సాధించిన తెలుగు గాయకుడు, బంతి (2)
20. వైద్యుడే కాదు, విద్యుత్ శాఖవాళ్లు చేసేపని (2)
21. సో...! అందం (3)
23. తాటాకు గుడిసె (2)
24. ఒక రకమైన పిండి, ఉడకబెడితే జిగురులా పని చేస్తుంది (2)
25. వెగటు కాదు సరాసరి (3)
26. కొడవటిగంటి కుటుంబరావు (2)
27. ఆహారంలో గొలుసు (2)

నిలువు :

1. సగం ధగధగ (2)
2. గోకులంలో పుట్టిన రోకలి (3)
4. హిందీ జనం (3)
6. భాస్కర శతకంలోని పద్యాల మకుటం (3)
9. ప్రయాణంలో మితిమీరిన - ప్రాణానికే ప్రమాదం (2)
10. శివుడి ఆజ్ఞ లేనిదే ఇదయినా కుట్టదని సామెత (2)
11. 'పల్లె కన్నీరు పెడుతోందో... ' పాట రచయిత (3)
12. పాత కాలం నాటి రెండు అణాలు (2)
13. ఆడదై పుట్టేకన్నా అడవిలో దీనిగా పుట్టడం మేలా? (2)
14. సగటులో 2/3 (2)
15. తలుపుకే కాదు... పాడుకునేటప్పుడు తొడమీద కూడా వేసుకునేది (2)
16. జాడ (2)
17. మేలుకొలుపులోని ఉపయోగం (2)
18. దానం చేసేవాడు (2)
19. బంటు (3)
20. కోరిక లోని చీర (2)
21. సోదాహరణంగా వెదుకూ! (2)
22. సీరియస్! (3)
23. పొరపాటు - పొర తీసేయ్ (2)
24. దీన్ని చూడగానే మాటకారులకు మైకం కమ్మేస్తుంది (2)

మాటలకోట - 61 జవాబు

	1 మూ	2 గ	మ	న	3 సు	4 లు		5 చీ
6 రా		లా			7 నా	సా		రా
	8 ప	టా	9 లం		మీ		10 ఈ	ల
11 ఊ	హ		12 చ	వి				
13 బి	రా		ము		14 అ		15 దా	16 గు
				17 మ	ర		18 బు	వ్వ
19 అ	ట్టు		20 ఆ		21 వం	22 కీ	లు	
నం		23 సు	రో			స		24 పో
తం		25 భా	గ్య	న	గ	ర	ము	

మంచి జోడీ

సురేష్: ఏంట్రా రమేష్! పెళ్లి ఎప్పుడు చేసుకుంటావ్?
రమేష్: మంచి జోడీ కోసం వెతుకుతున్నానా!
సురేష్: ఏం ఇంకా దొరకలేదా?
రమేష్: దొరికింది.
సురేష్: మరి ఆలస్యం ఏంటి?
రమేష్: ఆమె కూడా మంచి జోడీ కోసం వెతుకుతోంది.

కె.కె. రావు, కర్నూలు.

హ్హ... హ్హ...

సూర్యుడా? చంద్రుడా?

తాగుబోతు: (ఆకాశంవైపు చూస్తూ...) ఆ కనిపించేది సూర్యుడా? చంద్రుడా?
మరో తాగుబోతు: నేను ఈ నగరానికి కొత్త. నాక్కూడా తెలీదు.

సంగీత, విజయవాడ.

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను జతచేసి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్

కలంస్నేహం, బాలనేస్తాలు, మోటూరు హనుమంతరావు భవన్, 21/1,
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

పేరు: నిఖత్ ఖాతున్
చదువు: 9వ తరగతి
వయస్సు: 14 సం॥
స్కూలు: ఇడెన్ స్కూల్
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు: డ్రాయింగ్
చిరునామా: నిఖత్ ఖాతున్, డాటరాఫ్ : ఎమ్.డి. ముక్కార్ హైమద్, మౌలాలి, హైదరాబాద్.

పేరు: జీనత్ కౌసర్
చదువు: 8వ తరగతి
వయస్సు: 13 సం॥
స్కూలు: ఇడెన్ స్కూల్
లక్ష్యం: సైంటిస్ట్ కావడం
హాబీలు: కొత్త ప్రదేశాలు చూడడం
చిరునామా: జీనత్ కౌసర్, డాటరాఫ్ : ఎమ్.డి. ముక్కార్ హైమద్, మౌలాలి, హైదరాబాద్.

పేరు: ఎస్.నాగార్జున రాజు
చదువు: 8వ తరగతి
వయస్సు: 13 సం॥
స్కూలు: అంజలి స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్
లక్ష్యం : క్రికెటర్ కావడం
హాబీలు: క్రికెట్ ఆడడం, టీవీ చూడడం
చిరునామా: ఎస్.నాగార్జున రాజు, అంజలి స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, నయానగర్, కోదాడ, నల్లగొండ.

పేరు: కె. బాబు
చదువు: 8వ తరగతి
వయస్సు: 14 సం॥
స్కూలు: జి.హెచ్.ఎస్
లక్ష్యం: పోలీస్ ఆఫీసర్
హాబీలు: క్రికెట్, షటిల్ ఆడడం
చిరునామా: కె. బాబు, సన్నాఫ్ : కె. మోతీరాం, ఇం.నెం.1-4-10/2, మైలారం, బీర్కుర్, నిజామాబాద్.

పేరు: కె.జి. భార్గవ్
చదువు : 6వ తరగతి
వయస్సు : 11సం॥
స్కూలు : త్రివేణి స్కూల్
లక్ష్యం : ఇంజనీర్ కావడం
హాబీలు : క్రికెట్ ఆడడం, టీవీ చూడడం,
చిరునామా : కె.జి. భార్గవ్, త్రివేణి స్కూల్, పాల్వంచ బ్రాంచి, ఖమ్మం.

పేరు: కె.టి.ని. ప్రవీణ్
చదువు : 8వ తరగతి
వయస్సు : 13 సం॥
స్కూలు: త్రివేణి స్కూల్
లక్ష్యం : పోలీస్ ఆఫీసర్ కావడం
హాబీలు : క్రికెట్ ఆడడం, చెస్, కరాటే, డ్రాయింగ్
చిరునామా : కె.టి.వి. ప్రవీణ్, త్రివేణి స్కూల్, పాల్వంచ బ్రాంచి, ఖమ్మం.






అగ్గిపుల్ల ఆర్ట్...

చిన్నదిగా వుంటుంది కదాని చీప్‌గా చూస్తే కుదరదు మరి. ఒక్కోసారి ఆ చిన్నదే కళాఖండాలకు కీలకమైన వనరు కావొచ్చు. మీ ముందున్న చిత్రరాజాలను అందుకు ఉదాహరణగా చెప్పకోవచ్చు. చూడండి...అన్నీ అగ్గిపుల్లలతో చేసినవే. కోట, పడవ, ద్విచక్ర వాహనం, సీతాకోకచిలుక, భవనం, చర్చి, చెట్టు ... అన్నీ అగ్గిపుల్లలతో చేసిన కళాఖండాలే. వీటిని చూసి ఆనందించడానికి, అభినందించడానికి అరక్షణం చాలు. కానీ ఈ రూపంలోకి తేవడానికో... చాలా కావాలి. సమయం, ఓపిక, సృజన, పట్టుదల...అన్నీ వుండాలి. అప్పడే ఇలాంటివాటిని సృజించగలం. అవన్నీ మీలో వుంటే ఇంకేం...
మీ బుర్రకు పదును పెట్టండి.
అనక చేతికి పని పెట్టండి.